# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

బుధవారం 2, ఆగష్టు 2023 | 16 పేజీలు


## మన ఊరు మన బడి పనులు పూర్తి చేయాలి



- స్వచ్ఛ సర్వేక్షన్‌పై ప్రజలకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో..

చందుర్తి, ప్రభాతవార్త.

మన ఊరు మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలని, విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, అవగాహన పెంపొందించేందుకు కంప్యూటర్ చాంప్స్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టడం జరిగిందని, విద్యార్థులకు కంప్యూటర్ తరగతులు క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.

## కలుషిత నీరు సరఫరా

- మిషన్ భగీరథ నీటి సరఫరాపై పర్యవేక్షణ కరువు



- పట్టించుకోని అధికారులు
- రోగాలు బారిన పడే ప్రమాదం
- మిషన్ భగీరథ నీరంతా కలుషితం

కోనరావుపేట,ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వానలతో తాగు నీరంతా కలుషితమైంది. కలుషితమైనా నీరునే మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా సరఫరా చేస్తున్నారు. నీరంతా మురికి నీరు కావడంతో తాగేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మంగళవారం కోనరా వుపేట మండల కేంద్రంలోని గాంధీనగర్ కాలనీలో కలుషితమైనా మిషన్ భగీరథ నీరు సరఫరా ...

వివరాలు 2 లో..

## వైద్య కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

2 లో..



- ప్రాంగణంలో హైమస్ లైట్లు ఏర్పాటు చేయాలి
- కళాశాలలో వెలుతురు స్పష్టంగా ఉండేలా చూడాలి
- సామ్ మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ బి.గోపి


కరీంనగర్ ప్రభాతవార్త:

కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాలలో నిర్మాణం పనులకు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బి.గోపి అన్నారు. మంగళవారం కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనులను, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని పలు విభాగాలను జిల్లా కలెక్టర్ బి.గోపి పరిశీలించారు. కలెక్టర్ మెడికల్ కళాశాలలోని ప్రతి గదిని స్వయంగా పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా గాలి, వెలుతురు స్పష్టంగా ఉండేలా చూడాలని, తరగతుల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కళాశాల పరిసరాలలో ఎక్కడా పిచ్చిమొక్కలు లేకుండా శుభ్రం చేయించాలని తెలిపారు.

## ఉపాధ్యాయులకు తొలిమెట్టు శిక్షణ

4లో...

- అభ్యసన సామర్థ్యాల పెంపుకై ఈ విద్యా సంవత్సరం కూడా కొనసాగింపు
- మూడు దశల్లో ఇవ్వనున్న శిక్షణ
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు




కరీంనగర్ ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుకు, విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపుకు, గుణాత్మక మార్పుకై ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. చదవడం, రాయడంలో విద్యార్థుల సామర్థ్యాలు తగ్గుతున్న నేపథ్యంలో 1 నుండి 5వ తరగతి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల పెంపుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 23,179 ప్రభుత్వ పాఠశాలల్లో గత విద్యా సంవత్సరం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. 2022, ఆగస్టు 15న ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

## అతివలకు ఆసరాగా..... సఖి

2 లో..

- ఇప్పటివరకు 1459 కేసుల పరిష్కారం
- కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో నెంబర్ వన్
- వేధింపులపై తక్షణ స్పందన
- అందుబాటులో టోల్ ఫ్రీ నెంబర్ 181



జగిత్యాలబ్యూరో,ప్రభాతవార్త

నిత్యం ఏదో ఒక చోట,ఏదో ఒక సంఘటనలో మహిళలు బాధితులు కుమిలి పోతున్నారు.వీటిలో గృహ హింస,పనిచేసే చోట లైంగిక వేధింపులు,అత్యాచారాలు,మహిళలు,పిల్లల అక్రమ రవాణా,యాసిడ్ దాడులు,వరకట్నం వేధింపులు,కిడ్నాప్,చీటింగ్ కేసులు ఉంటున్నాయి.ఇలాంటి సమయంలో పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసేందుకు పలువురు చొరవ చూపడం లేదు.

# మన ఊరు మన బడి పనులు పూర్తి చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.

**మొదటి పేజి తరువాయి :** గత సంవత్సరం 1200 మొక్కలు నాటామని, కిలోమీటరుకు ఒక వాచ్ అండ్ వార్డు చొప్పన ముగ్గురిని నియమించామని గ్రామ పంచాయతీ కార్యదర్శి వివరించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోయి ఉంటే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 20లక్షల రూపాయలతో విద్యుత్ సరఫరా, డ్రింకింగ్ వాటర్, మేజర్, మైనర్ రిపేర్ పనులు, డైనింగ్ హాల్ పనులు చేపడుతున్నట్లు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇందులో విద్యుత్ పనులు పూర్తి కాగా, మేజర్, మైనర్ రిపేర్ పనులు చివరి దశలో ఉన్నాయని, డైనింగ్ హాల్ నిర్మాణానికి ఇంకా నిధులు మంజూరు కావాల్సి ఉందని తెలిపారు. ఈజిఎస్‌లో భాగంగా 3లక్షల రూపాయలతో చేపట్టిన టాయిలెట్ల నిర్మాణం చివరి దశలో ఉందని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా పనులన్ని పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల తీరును కలెక్టర్ పరిశీ లించారు. కంప్యూటర్ ఛాంప్స్ కార్య క్రమంలో భాగంగా కంప్యూటర్ తరగతులను సక్ర మంగా నిర్వహిస్తున్నారా... లేదా అనే వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు



సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొంది ంచుకునేందుకే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ అన్నారు. క్రమం తప్పకుండా కంప్యూటర్ తరగతులు నిర్వ హించాలని ఉపాధ్యాయుడిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 60 పాఠశాలల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమ అమలు తీరును జిల్లా విద్యాధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో 2లక్షల రూపాయలతో విద్యుత్ సరఫరా, మేజర్, మైనర్ రిపేర్ పనులు పూర్తి చేసి, ప్రారం భించడం జరిగిందని కలెక్టర్‌కు అధికారులు వివరించారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా కేంద్ర బృందం పర్యటనకు సర్వం సన్నద్ధంగా ఉండాలని అన్నారు. గ్రామంలోని ప్రజలందరికీ తడి, పొడి చెత్త నిర్వహణ, స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించాలని సర్పంచ్‌ను, గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అలాగే పిఎంఎఫ్ఎంఈ పథకంలో భాగంగా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ గురించి అవగాహన కల్పించి, జీవనోపాధి అందించే యూని ట్లను ఏర్పాటు చేసు కునేలా చూడాలని సూచిం చారు. దీనిపై ఐకెపి సిసిలతో సమావేశం నిర్వహించాలని ఎంపిడిఓను కలెక్టర్ ఆదేశించారు. చందుర్తి మండల కేంద్రంలో స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా ఐదు లక్షల రూపాయలతో నిర్మించిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ షెడ్‌ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ముఖ్యమైన అంశమని అన్నారు. గ్రామాల నుంచి వచ్చే వ్యర్థాలు కలెక్షన్ చేసుకోవడానికి ఏ గ్రామం నుంచి ఏ రోజు రావాలో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సూచించారు. రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ షెడ్ నిర్వహణను సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌కు అనుసంధానం చేయాలని అన్నారు. షెడ్‌లో పేర్లు రాయాలని ఏఈకి సూచించారు. ఇక్కడ సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను జిల్లా కేంద్రంలోని డిఆర్‌సిసి కేంద్రానికి, ఏజెన్సీలకు విక్రయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి రమేష్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, అడిషనల్ డిఆర్‌డిఓ మధుమోహన్, ఎంపిడిఓ రవీందర్, తహశీల్దార్ మజీద్, ఎపిడి నర్సింహులు, ఎంపిఓ ప్రదీప్, సర్పంచ్‌లు లక్ష్మినారాయణ, ప్రేమలత, వైస్ ఎంపిపి అబ్రహం తదితరులున్నారు.

# బాధితులకు మనోధైర్యం-అతివలకు ఆసరాగా సఖీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** నిత్యం ఏదో ఒక చోట,ఏదో ఒక సంఘటనలో మహిళలు బాధితులు కుమిలి పోతున్నారు.వీటిలో గృహ హింస,పనిచేసే చోట లైంగిక వేధింపులు,అత్యాచారాలు,మహిళలు,పిల్లల అక్రమ రవాణా,యాసిడ్ దాడులు,వరకట్నం వేధిం పులు, కిడ్నాప్,చీటింగ్ కేసులు ఉంటున్నాయి. ఇలాంటి సమయంలో పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసేందుకు పలువురు చొరవ చూపడం లేదు.వీరికి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లాల్లో సఖీ కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. జగిత్యాల జిల్లా కేంద్రంలో 26 ఏప్రిల్ 2019న అప్పటి కలెక్టర్ శరత్ ప్రారంభించారు.ఈ కేంద్రానికి సిఈవోగా మూగల జయశ్రీ,గౌరవ సలహా దారుగా సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్‌కుమార్, అడ్మిన్‌గా మనీలా,పర్యవేక్షకులుగా జిల్లా సంక్షేమ అధికారి నరేష్ వ్యవహరిస్తున్నారు.ఈ కేంద్రం ద్వారా మహిళలు క్లిష్ట సమయాల్లో తగిన సలహాలు, కౌన్సె లింగ్,అవసర సలహాలు అందు కుంటున్నారు. మహిళలకు హక్కులు,చట్టాలపై అవ గాహన కల్పిస్తున్నారు.

**సేవలు ఇవీ.....**

సఖీ ముఖ్య ఉద్దేశ్యం ఒకే చోట బాధిత మహిళలకు అన్ని వసతులు,రక్షణతో కూడిన సేవలు అందజేయడం.సఖిలో కౌన్సె లింగ్, పోలీస్, న్యాయ, వైద్య,సహాయం లభిస్తుంది. అవసరం ఉన్న మహిళలకు తాత్కాలిక వసతి సౌకర్యాలు ఉంటాయి.ఏ చిన్న కష్టం వచ్చినా మహిళలు హెల్ప్ లైన్ నెంబర్ 181 ద్వారా సఖీ కేంద్రాన్ని సంప్రదించవచ్చు.ఈ కేంద్రం 24 గంటలు పనిచేస్తుంది.దంపతులును వేర్వేరుగా, జంటగా కౌన్సె లింగ్ నిర్వహించి, కలహాలకు కారణాలు తెలుసుకొని తగిన సలహాలు,సూచనలు ఇస్తూ,అవసరం అయిన సహాయం



అందిస్తూ,విడిపోయే జంటలను ఒక్కటిగా చేస్తున్నారు.

**జిల్లాలో సఖీ కేంద్రంలో కేసుల పరిష్కారం ఇలా.....**

30 జులై 2023 వరకు సఖీ కేంద్రంలో 1459 కేసులు నమోదు కాగా 826 కేసులు పరిష్క రించ బడ్డాయి.633 కేసులు పరిష్కార దశలో ఉన్నాయి.గృహ హింస కేసులు 966,ప్రేమ వివాహాలు,చీటింగ్ 105,మిస్సింగ్, కిడ్నాప్ 88,బాల్య వివాహాలు 06,వరకట్న వేదిం పులు 23,పోక్సో కేసులు 10,యాసిడ్ దాడులు 01,ఇతర కేసులు 247 ఈ కేంద్రంలో నమోదు అయ్యాయి.బాధిత మహిళలు ఎలాంటి సమస్యలు ఉన్నా మనోధైర్యం కోల్పోకుండా హెల్ప్‌లైన్ 181 ద్వారా సఖీ కేంద్రాన్ని సంప్రదించి సమస్యలను పరిష్కారం చేసుకునే అవకాశం ఎంతగానో ఉన్నది.

**సఖీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి........**

1.సఖీ సిఈవో జయశ్రీ

సఖీ కేంద్రాన్ని జిల్లాలోని అన్ని ప్రాంతా లకు, అన్నిరంగాలకు చెందిన మహిళలు సద్వినియోగం చేసుకో వాలి. సఖీ కేంద్రానికి వస్తున్న బాధితులకు అండగా ఉంటున్నాము.అవగాహన సమా వేశాలు నిర్వహిస్తున్నాము.జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ఆదేశాలు పాటిస్తూ,ముఖ్యంగా మా కేంద్ర గౌరవ సలహాదారు,సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్‌తో ప్రతి కేసుల్లో అవసరమైన సలహాలు ఎప్పటి కప్పుడు తీసుకోవడం మా సఖీ కేంద్రానికి ఎంతగానో ఉపకరిస్తుంది.మహిళా చట్టాలు సద్వినియోగం కోసం జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాము.జిల్లా సంక్షేమ అధికారి నరేష్ పర్యవేక్షణలో అత్యుత్తమ సేవలు అందిస్తున్నాము.

**అతివలకు ఆసరా-సఖీతో భరోసా**

**2.హరి అశోక్‌కుమార్,న్యాయవాది,సఖీగౌరవ సలహాదారు,**

సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు.

దేశంలోని ఏ రాష్ట్రంలో లేని రీతిగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలో సఖీ కేంద్రాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ఏర్పాటు చేయించడం అతివలకు భరోసా నిస్తుంది.బాధిత మహిళల వివరాలను ఈ కేంద్రంలో గోప్యంగా



ఉంచుతారు.రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో సఖీ కేంద్రానికి జిల్లా కేంద్రంలో సొంత భవనానికి స్థలం,నిధులు రూ.50 లక్షలు మంజూరు అయ్యి,నిర్మాణ పనులు పూర్తికాగా 28 జులై 2023 రోజున రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సఖీ నూతన భవనాన్ని ధరూర్ క్యాంపు,కలెక్టరేట్ సమీపంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్,జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంతసురేష్,జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌లకు,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాషలకు ధన్యవాదాలు.ఈ జగిత్యాల జిల్లా సఖీ కేంద్రంలో ఇప్పటి వరకు 1459 కేసులు నమోదు కాగా 826 కేసులు పరిష్కరించి,633 కేసులు పరిష్కారం దశలో ఉండడంతో రాష్ట్రంలో నెంబర్‌వన్‌గా నిలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

# వైద్య కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

కరీంనగర్ ప్రభాతవార్త:




**మొదటి పేజి తరువాయి :** కలెక్టర్ మెడికల్ కళాశాలలోని ప్రతి గదిని స్వయంగా పరిశీలించారు. తరగతి గదులలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా గాలి, వెలుతురు స్పష్టంగా ఉండేలా చూడాలని, తరగతుల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కళాశాల పరిసరాలలో ఎక్కడా పిచ్చిమొక్కలు లేకుండా శుభ్రం చేయించాలని తెలిపారు. కళాశాలలో సివిల్ పనులు పూర్తవగా, మిగిలిన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని, పరిపాలన విభాగం, అదనపు పనులను ప్రారంభించడానికి అవసరమైన చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కళాశాలలో విద్యార్థుల కొరకు భోజనం, అల్పాహారం కొరకు మెప్మావారితో క్యాంటిన్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని, ప్రాంగణంలో హైమస్ లైట్లను ఏర్పాటు చేయాలని, కళాశాల ప్రవేశం వద్ద పెద్ద సైన్ బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్లను కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, కమీషనర్ ఇతర అధికారులు శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓపి, జనరల్ వార్డు, ప్రసుతి విభాగం, రేడియాలజి, డయోగ్నోస్టిక్ తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఓపిలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చే వారికి త్వరగా చికిత్సను అందించి వారిని పంపించేలా చూడాలని, ప్రసుతి విభాగాన్ని మరింత అభివృద్ధి పరచాలని సూచించారు. జనరల్ వార్డులో చికిత్స తీసుకుంటున్న వారితో ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యం, అల్పాహారం, భోజనం గురించి పేషెంట్లు, వారి సహాయకుల ద్వారా వాకబు చేశారు. తెలంగాణ డయోగ్నోస్టిక్ కేంద్రానికి వెళ్లి జిల్లాలోని యూపీహెచ్సి, పిహెచ్సి, సిహెచ్సిలతో పాటు వెల్ నెస్ సెంటర్ల ద్వారా నమూనాలను స్వీకరించే విధానాన్ని, వాటి రిపోర్టులను పెషేంట్లకు, డాక్టర్లకు తెలియజేసే విధానాం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులను పరిశీలించారు. అదనపు పనులకు సంబంధించిన నివేదికను సిద్ధం చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. సామ్, మామ్ పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఐసిడిఎస్, సూపర్ వైజర్ల ద్వారా సామ్ మామ్ పిల్లల వివరాలను సేకరించి మెరుగైన వైద్యం అందించడంతోపాటు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషన్ ప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ఎంఓ జ్యోతి, అడిషనల్ ఆర్ఎంఓ నవీన తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత నీరు సరఫరా

కోనరావుపేట,ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ఇటీవల కురిసిన వానలతో తాగు నీరంతా కలుషితమైంది. కలుషితమైనా నీరునే మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా సరఫరా చేస్తున్నారు. నీరంతా మురికి నీరు కావడంతో తాగేందుకు ప్రజలు ఇబ్బం దులు పడ్డారు. మంగళ వారం కోన రావుపేట మండల కేంద్రం లోని గాంధీనగర్ కాలనీలో కలుషితమైనా మిషన్ భగీరథ నీరు సరఫరా చేయడం పై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సీజనల్ వ్యాధుల ద్వారా ఇబ్బందులు పడుతున్న స్థానికులకు కలుషితమైనా తాగు నీరు సరఫరా చేయడంతో వంట చేసేందుకు దహాం తీర్చుకు



నేందుకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు.కలుషితమైనా నీరును సరఫరా అవుతాయని అధికారులకు, పాలకులకు విన్నవించుకున్న పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు. ఇప్పటికే ఇటీవల కురిసి వానలతో వ్యాధుల బారిన పడుతున్నా తమకు కలుషితమైనా నీటి సరఫరా చేస్తే అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందనీ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, స్వచ్ఛమైనా తాగు నీటి సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అరాచక పాలన

### పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అరాచక పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా పాల ఉత్పత్తి దారులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. పాల ఉత్పత్తి దారులు ప్రోత్స హించాలని ప్రతి లీటర్‌కు రూ. 4 కల్పించాలని ప్రకటన కూడా చేశారు. నాలుగున్నర ఏళ్లలో ఇంతవరకు ప్రోత్సాహకం ఇవ్వలేదు. గతంలో మండలిలో ప్రతి చర్చలో ఈ అంశాన్ని లేవనెత్తి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. మంత్రులు చర్యలు తీసుకుంటామని చెప్పడం తప్పా ఇప్పటివరకు అమలు చేయడం లేదన్నారు. కరీంనగర్ పాల ఉత్పత్తి దారుల సంఘం ఆస్తులు అన్ని ప్రభుత్వానివేనని, ఉమ్మడి రాష్ట్రంలో విజయ డైరీకి ఇస్తే, కరీంనగర్ పాల డైరీ పేరిట ఆస్తులు మార్చుకున్నారన్నారు. రైతులకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వడంలో చొరవ చూపడం లేదన్నారు. రాష్ట్ర ప్రాణాళిక బోర్డు ఉపాద్యాక్షుడు వినోద్‌కుమార్‌తో ప్రోత్సాహం చెల్లించాలని దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం స్పందించి పాల ఉత్పత్తి దారులకు చెల్లించాల్సిన ప్రోత్సాహకాలు చెల్లించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతుబంధు పెట్టుబడి కోసం ఉపయోగపడుతుందని భావిస్తే ఆరు ఎకరాలు మించి ఎవరికి రైతుబంధు రాలేదన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామన్న హామీ మొదటి సంవత్సరంలో కనుమరుగు అయిందన్నారు. మూడేళ్లలో కేవలం 2021-22లో కేవలం 100 మందికి దళితబంధు ఇచ్చారు. 2023-24లో మరోసారి అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ లాగా మరోసారి నియోజకవర్గానికి 3 వేల ఇళ్లు కట్టిస్తామని చెప్పారు. ఆర్టీసి ఉద్యోగులను పేస్కేల్ కల్పించడం కార్మికుల శ్రేయస్సు ముఖ్యమని, సర్వీస్ క్రమబద్ధీకరణ ఉద్యోగంలో చేరినప్పటి నుండి సర్వీస్‌ను పరిగణనలోకి తీసుకోవాలని, ఉద్యోగులు సర్వీస్‌లో జాయిన్ అయిన్నప్పటి నుండి సర్వీస్ పరిగణలోకి తీసుకొని పేస్కేల్ నిర్ధారణ చేయాలన్నారు. అర్హతలకు అనుగుణంగా జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగం కల్పించాలని, నిబంధనలకు అనుగుణంగా పేస్కేల్ అమలుచేయాలని అన్నారు. 2020 నుండి పదవి విరమణ పొందిన ఆర్టీసి ఉద్యోగులకు ఇప్పటి వరకు ఫైనల్ సెటిల్మెంట్ లేదని, ఆర్టీసి క్రెటిట్ కో ఆపరేటివ్ సొసైటీ నిధులు ఏమయ్యాయో ఇప్పటి వరకు తెలియదన్నారు. కేంద్ర ప్రభుత్వం పెన్షన్ స్కీం అమలుకు రాష్ట్రాలకు స్వేచ్ఛనిచ్చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకుడు కెసిఆర్ ఆర్టీసి కార్మికులు హక్కుల సాధనకోసం ఉద్యమిస్తే వారి యూనియన్ రద్దు చేశారన్నారు. కార్మికులు క్రెడిట్ కో ఆపరేటివ్‌లో జమ చేసుకున్న నిదులు వారి ఖాతాలకు జమ కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలుచేసి, ఆర్టీసి ఉద్యోగులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు గిరినాగభూషణం, బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు జున్ను రాజేంధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్, పిసిసి ఎన్‌ఆర్‌ఐ సెల్ కన్వీనర్ చాంద్‌పాషా, చందా రాధాకిషన్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ధర రమేష్‌బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు, మొగిలి, కొయ్యడ మహిపాల్, జలేంధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కమీషన్ల మీద శ్రద్ధ సమస్యల పరిష్కారంలో లేదు

మల్లాపూర్ - ప్రభాతవార్త :

ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాల నేపథ్యంలో మల్లాపూర్ మండలంలో వర్షపు వరద నీటితో నష్టపోయిన పొలాలు, తెగిపోయిన చెరువులు, పాడైపోయిన రోడ్లు పరిశీలించి వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరంకు రూ. 50వేలు నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ జనసమితి నియోజకవర్గ ఇంచార్జి, రైతు విభాగ రాష్ట్ర అధ్యక్షుడు కంతి మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మల్లాపూర్ మండలంలోని మోడల్ స్కూల్ వద్ద వరదలకు తెగిపోయి పాడైపోయిన రోడ్లను, తెగిపోయిన గొర్రెపల్లి చెరువును, వరద మూలంగా కూలిపోయిన ప్రాథమిక పాఠశాల ప్రహారీ గోడను, దాంరాజ్‌పల్లిగ్రామంలో పాడైపోయిన రోడ్లను, కొట్టుకుపోయిన పంటపొలాలను పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మల్లాపూర్ మోడల్ స్కూల్ వద్ద కొట్టుకుపోయిన దాంరాజ్‌పల్లి రోడ్డు, మండలంలో వరదకు ఇసుక మేటకు వేసి కొట్టుకుపోయిన పంట పొలాలు పరిశీలించారు. మూడు సం.లుగా వరదలకే రోడ్డు కొట్టుకుపోవడం అధికారులు, నాయకులు తాత్కాలిక మరమ్మత్తులు చేయడం, ప్రతి ఏటా ఇదే జరుగుతుందన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, మరమ్మత్తులు చేసినామని చెప్పుకోవడమే గాని వాటి నాణ్యత ఏ పాటిదో ఇటీవల కురిసిన వర్షాలకు తెలిసిపోయిందన్నారు. గత మార్చ్, ఏప్రిల్ నెలల్లో అకాల వర్షాలకు పండ్ల తోటలు, పంట నష్టంజరిగినా రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు నష్టపరిహారం మంజూరు చేస్తామని ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు రావు ప్రకటనలు ఇవ్వడం అంటే మరోసారి నష్టపోయిన రైతులను మోసం చేయడమే అంతే కాకుండా తండ్రి కొడుకులు, మాయమాటలు చెబుతూ పర్యటనలు చేస్తూ ప్రజలు మోసం చేస్తున్నారాన్నారు. కమీషన్‌లు కోసం తాత్కాలిక మరమ్మత్తు పనులు కాకుండా శాశ్వత నిర్మాణాలు చేపట్టి ఈలాంటి నష్టం భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్క కమలాకర్, జిల్లా కార్యదర్శి వన్నెల శశికుమార్, నియోజకవర్గ కన్వీనర్ రాపల్లి శ్యామ్ కుమార్, కనుల విద్యార్థి కేశపాక తరుణ్, రాష్ట్ర కార్యదర్శి విద్యార్థి , తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల ఆదాయ పన్ను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల ఆదాయ పన్ను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిపై మంగళవారం జరిగిన యూనియన్ గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికుల ఆదాయ పన్ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుందని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పేద ప్రజలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట, ప్రభాతవార్త.



పేద ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం, సిఎం కెసిఆర్ అండగా నిలుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణం లోని పలు వార్డులలో అనారోగ్యానికి గురై ఆసుపత్రులలో చికిత్స పొందిన రోగులకు ఆసుపత్రిలో వైద్య చికిత్సకు పెట్టిన వైద్య ఖర్చులు, వారికి భారం కాకూడదని తెలంగాణ ప్రభుత్వం వైద్య ఖర్చుల నిమిత్తం రోగులకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్న సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ, హుజూరాబాద్ నియోజక వర్గ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి పాడి కౌశిక్ రెడ్డి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. పట్టణంలోని పలు వార్డులకు చెందిన లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. పట్టణంలోని పలు వార్డులకు చెందిన లబ్ధిదారలకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, జడిపటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, గాజుల భాస్కర్, దిడ్డి రాంమోహన్, జుగురు సదానందం, పాతకాల రమేష్, దయ్యాల శ్రీనివాస్, ఇతర కౌన్సెలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకుల భోగం వెంకటేష్, మైస మహేందర్, వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన జమ్మికుంట గురుకుల విద్యార్థులు

జమ్మికుంట, ప్రభాతవార్త.

ఇటీవల జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల జమ్మికుంట పట్టణానికి చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్ 16 విభాగంలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎంపిసి ఎస్. వంశీ 100 మీటర్‌లో బంగారు పథకం, 400 మీటర్‌లో వెండి పథకం సాధించారు. అండర్ 18 విభాగంలో జావలిన్ త్రోలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతునన ఎంపిసి డి. అభిలాష్ వెండి పతకం సాధించారు. ఈ నెల హనుమకొండలో 07.08.2023 సోమవారం నాడు జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళ్ళాశాల ప్రిన్సిపాల బి. కుమారస్వామి, ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్. సుమన్, ఫిజికల్ ఎడ్యూకేషన్ టీచర్ ఎస్. రాజేందర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# నేరాలు-దారుణాలు



## మరిమడ్లలో దొంగతనం..

**-బంగారు అభరణాలతో పాటు నగదు చోరీ**

**-పోలీసుల అదుపులో దొంగ**

**-వెల్లడించని పోలీసులు**

కోనరావుపేట, ప్రభాతవార్త

కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో ఓ ఇంట్లో బంగారు అభరణాలను గుర్తు తెలియన వ్యక్తులు ఎత్తుకెళ్లారు. గ్రామానికి చెందిన తిక్కల భూంరాజు అనే ఇంటికి తాళం వేసి ఉండగా, తాళం పగుల గొట్టి ఇంట్లోకి చోరబడి అర తులం బంగారు అభరణాలతో పాటు రూ. 5 వేల నగదును ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. భూంరాజు పొలం పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి పొలం దగ్గరకు వెళ్లడంతో గుర్తుతెలియని వ్యక్తులు ఈ ఘాతుకాని పాల్పడినట్లు తెలిసింది. ఈ మేరకు బాధితుడు పోలీస్‌లకు ఫిర్యాదు చేయడం కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ దొంగతానికి పాల్పడిన వ్యక్తిని పోలీస్‌లు అదుపులోకి తీసుకోని విచారిస్తున్నట్లు తెలిసింది.

## ఆంజనేయ స్వామి ఆలయంలో హుండిలోని డబ్బులు దొంగతనం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పెద్దకొమురు గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు ఆలయంలో చొరబడి హుండీ తాళం పగలగొట్టి అందులో ఉన్న డబ్బులు తీసుకెళ్ళిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... సోమవారం రాత్రి ఆంజనేయస్వామి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చొరబడి దాదాపు నాలుగు ఐదు సంవత్సరాల నుండి ఉన్న హుండీని పగలగొట్టి డబ్బులు తీసుకెళ్ళిన్నట్లు సమచారం. నిత్యం ధూప దీప నైవేధ్యానికి సమర్పించే భక్తుడు ప్రతిరోజు ఉదయాన్నే వచ్చి నైవేధ్యానికి సమర్పించే భక్తుడు ప్రతిరోజు ఉదయాన్నే వచ్చి ఆలయం శుద్ధి చేసే వారు వచ్చేసరికి ఆలయంలో హుండీ పగలగొట్టి ఉండటం చూసి పలువురికి సమాచారం అందించారు. గ్రామ నివాసాల వద్ద ఉన్న ఆలయానికి రక్షణ లేకపోవడం శోచనీయమని, తరచుగా గ్రామాలలో దొంగతనాలు జరుగుతున్నాయని, మూడు రోజుల క్రితం గ్రామంలో ఒకరి ఇంట్లో చొరబడి విలువైన షేర్వాని కొంత నగదు ఎత్తుకుపోయినట్లు సమాచారం ఇంత జరుగుతున్న ఎవరు పట్టించుకోవడం శోచనీయమని అదే విధంగా గ్రామ రక్షణ కోసం ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఇలాంటి సంఘటనలు జరగడం గ్రామ ప్రజలకు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే నేరస్తులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గుడిలో దొంగలు పడ్డారు...

తిమ్మాపూర్, ప్రబాత వార్త:



మండలంలోని రామకృష్ణ కాలనీలో ఇటీవల నిర్మించిన మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం దొంగలు పడి దొచుకున్నారు. స్దానికులు తెలిపిన సమాచారం మేరకు ఎల్ యం డి ఎస్సై ప్రమోద్ రెడ్డి సంఘటన స్దలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. గుడిలో నాలుగు గంటలు ,రెండు పెద్ద హారతి కర్పూరాలు పోయినట్లు గుర్తించారు. వీటి విలువ సూమారు రూ. 20 వేలు ఉంటుందని తెలిపారు. యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల ఓదేలు, గుడి చైర్మన్ పొలం అంజయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శీలం ప్రమోద్ రెడ్డి పేర్కొన్నారు.

## ఘనంగా ఆటో కార్మికుల దినోత్సవ వేడుకలు

జమ్మికుంట, ప్రభాతవార్త.

అంతర్జాతీయ ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లు కేక్ కట్ చేసి అంతర్జాతీయ ఆటో కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించి, మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు సుంకరి రమేష్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి. సలీం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యెగ్గని శ్రీనివాస్, ఎబివిపి నాయకులు అమ్మ వెంకటేష్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఒక ఫోన్ చేస్తే చాలు స్పందించి సేవలు అందించేది ఒక్క ఆటో డ్రైవర్‌లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు రమేష్, శ్రీను, అభి, నాగరాజు, కిష్టయ్య, సదయ్య తదితరులున్నారు

# నేటి నుండి ఉపాధ్యాయులకు తొలిమెట్టు శిక్షణ

కరీంనగర్, ప్రభాతవార్త:

**మొదటిపేజీ తరువాయి**

రెండు విద్యా సంవత్సరాలు తీవ్రంగా నష్టపోయి చదవడం, రాయడంలో వెనుకబడ్డారు. సామర్థ్యాలు తగ్గడంతో ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమం ద్వారా సామర్థ్యాల పెంపుకు చర్యలు చేపట్టింది. మూస పద్ధతిన కాకుండా పాఠ్య ప్రణాళికలను తయారు చేసి భోదనోపకరణాలతో భోదిస్తే విద్యార్థులకు పాఠ్యాంశాలు సులువుగా అర్థమవుతాయి. భోదనా విధానం కూడా సులువు అవుతుంది. భోదనోపకరణాలతో విద్యా భోదన చేస్తే ఉపాధ్యాయుల్లో కూడా పోటీతత్వం నెలకొంటుంది. ఈ క్రమంలో విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. ఈ క్రమంలోనే ఈ విద్యా స ంవత్సరం కూడా తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సులభతర భోదనకు కార్యాచరణ సిద్ధం చేశారు. నేటి నుండి ఈ నెల 8 వరకు దశల వారీగా ఉపాధ్యాయులకు మండల స్థాయిలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. నేడు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా శిక్షణా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. జిల్లాలోని 23 మండలాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 722 ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ నెల 2,3 తేదీల్లో తెలుగు, 4,5న గణితం, 7,8 తేదీల్లో ఇంగ్లీష్ సబ్జెక్టు టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఒక్కొక్క మండలానికి ఆరుగురు ఆర్‌పిలతో టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లాలోని 23 మండలాలకు 138 మంది రిసోర్స్ పర్సన్‌లను నియమించారు. తరగతి గదిలో 45 నిమిషాలు భోదన, మరో 45 నిమిషాలు అభ్యసన కృత్యాలు సాధన చేయాలి. ఈ మేరకు విద్యార్థులకు వర్క్‌బుక్స్ కూడా పంపిణీ చేశారు. శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు హ్యాండ్ బుక్స్‌పై శిక్షణ ఇవ్వనున్నారు. రోజు వారీ భోదన ప్రణాళికలు, పీరియడ్ ప్లాన్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ (టిఎల్‌ఎం)పై శిక్షణ ఉంటుంది. ముగ్గురు ఉపాధ్యాయులు పనిచేస్తున్న పాఠశాలల్లో ఇద్దరికి, ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్న పాఠశాలల్లో ఒక్కరికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణను మండలాల్లో మండల విద్యాశాఖ అధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో ఉపాధ్యాయులు అమలు చేయాల్సి ఉంటుంది. నిరంతరం తొలిమెట్టుపై పర్యవేక్షణ కొనసాగనుంది. శిక్షణ పూర్తి కాగానే పాఠశాలల్లో రెండవ విడత తొలిమెట్టు కార్యక్రమం అమలు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా విద్యార్థుల సంఖ్య మెరుగుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. గత నెల జూలై మాసమంతా పాఠశాలల్లో పఠనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యాభోదన చేసిన అనంతరం చెప్పిన పాఠాన్ని విద్యార్థులతో చదివించి వారిలో సామర్థ్యాల పెంపుకు కృషి చేశారు. అదే విధంగా లైబ్రరీ, క్రీడలకు ప్రత్యేక పీరియడ్ కేటాయించారు. దీంతో విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకుంటున్నారు. క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తున్నారు. మన ఊరు - మన బడి పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తి కావడంతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్థశ కలిగింది. మరి కొన్ని పాఠశాలలకు కూడా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కలగనున్నాయి. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం విద్యారంగ పటిష్టతకు, విద్యార్థుల సంక్షేమానికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది.

## బిసి రిజర్వేషన్లు పెంచాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో విలేకరుల సమావేశంలో రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో వున్నా జనాభా ప్రతిపాదికన బిసి రిజర్వేషన్ పెంచాలని బిసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బిసి రిజర్వేషన్లపై తమ వైఖరినీ తెలుపాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన రాష్ట్రంలో 60 శాతం ఉన్న బిసిలను వివిధ పార్టీలు విస్మరిస్తున్నాయని ఎప్పుడో 40 ఏళ్ల కింద ఇచ్చిన 25 శాతం రిజర్వేషన్లు ఇంకా అదే కొనసాగిస్తూ బిసిలను సామాజికంగా రాజకీయంగా విద్యా ఉద్యోగ పరంగా వెనుకబాటుకు గురి చేశారు. రాష్ట్రంలో వివిధ పార్టీలో బిసి నాయకులుగా మంత్రులుగా ఉన్న బిసి నాయకులు కనీసం రిజర్వేషన్‌పై మాట్లాడకపోవడం తమ పార్టీపై ఒత్తిడి తేకపోవడం దురదృష్టకరమని వాపోయారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల మహిపాల్, బిసి నాయకులు సిరికొండ తిరుపతి, బిసి విద్యార్థి సంఘం టౌన్ అధ్యక్షుడు తాడూర్ సంజయ్, వెంకటేష్‌గౌడ్, అభి, ముస్తాఫా, సిరికొండ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

వెల్గటూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా వెల్గటూర్ ప్యాక్స్ చైర్మన్ గోలి రత్నాకర్ దంపతులు మంగళవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారి కుమారుడు గోలి వంశీ-సంధ్యల కూతురు వర్ణిక జన్మదిన వేడుకలను భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేరుగు మురళిగౌడ్, ఉప సర్పంచ్ గుండాటి సందీప్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ మేరుగు నరేష్‌గౌడ్, గంధ్ర శ్రీకాంత్‌రావు, జగదీశ్, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యా బోధనపై ఆరా తీశారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలను పరిశీలించారు. మన ఊరు మన బడి పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వికృత లక్ష్మినారాయణ, బోయినపల్లి తిరుపతి పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌తో సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) జివి శ్యాం ప్రసాద్ లాల్‌తో సింగరేణి ఆర్జీ 2 ఏరియా భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తదితర విషయాలపై ప్రత్యేక సమావేశాన్ని మంగవారం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ పెద్దపల్లి ఎం.శ్రీనివాస్, ఆర్డీఓ మంథని వి.హనుమ, ఆర్జీ 2 ఏరియా జిఎం ఎ.మనోహర్, ఆర్జీ 1, 2 ఏరియాల జిఎంలు కూడా పాల్గొన్నారు. ఓసిపి 3 ప్రాజెక్ట్ విస్తరణలో భాగంగా పెద్దంపేట గ్రామానికి చెందిన భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ తదితర విషయాలపై ఆర్జీ 1 జిఎం ఎ.మనోహర్ పూర్తి వివరాలను తెలిపారు. సింగరేణికి సంబంధించి భూసేకరణ విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. వారి వెంట సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డిప్యూటీ మెనేజర్ సురేష్ బాబు, ఆర్జీ 1, 3 ఏరియాల ఎస్టేట్స్ అధికారులున్నారు.

# కోరుట్ల వార్త

## బార్ కౌన్సిల్ సభ్యులకు సన్మానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



బార్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ హైకోర్టు హైదరాబాద్‌లో బార్ కౌన్సిల్ సభ్యులుగా మండలం లోని మోహన్‌రావుపేట గ్రామనికి చెందిన బొలిశెట్టి రాజేంధర్, చిన్నమెట్‌పల్లి గ్రామనికి చెందిన పల్లెర్ల రాకేష్‌లు ప్రమాణస్వీకరం చేసినందుకు మిత్రులు శాలువలతో సన్మానించి పుష్ప గుచ్చాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని ధర్మారం గ్రామంలో తల్లిపాల వారోత్స వాలు నిర్వహిం చారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తల్లులకు, గర్భిణిలకు తల్లిపాల వారోత్స వాలపై అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో నీరజ, సర్పంచ్ ఇప్ప మంగరాజేంధర్, ఎంపీటీసీ నాగిరిడ్డి సభాష్, ఉపసర్పంచ్ పొలాస రాజమురళి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ షైనిమాథ్య, అంగన్‌వాడి టీచరులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు జడ్పి చైర్మన్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన అక్కల రజిత, బూడిది రాజమల్లు, మంతని దుర్గమ్మ వివిధ కారణాలతో మృతి చెందగా, వారి కుటుంబాలను పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మంగళవారం పరామర్శించారు. మృతి గల కారణాలను అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్‌ఎంపిపి సుదాటి రవీందర్ రావు, ఎంపిటిసి అల్లం తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లంపల్లి రమేష్ తదితరులున్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

సిరిసిల్ల రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటిసారిగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సిఐ సదన్ కుమార్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా సైబర్ క్రైమ్ నేరానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు డయల్ చేయాలని సూచించారు. అలాగే గ్రామాల్లో వ్యక్తిగత అవసరాల నిమిత్తం అప్పులు ఇవ్వడం, తీసుకోవడం సహజ మే అయినను అధిక వడ్డీలకు డబ్బులు ఇవ్వడం నేరమని, అక్రమ వడ్డీ వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కారాదని, ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అత్యవసర సమయంలో పోలీసు వారి సేవలు కోసం డయల్ 100కు కాల్ చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, మహిళలు ఇబ్బందులకు గురైనప్పుడు షీ టీం సేవలను వినియోగించుకోవాలని అన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసు వారికి మండల ప్రజలు సహకరించాలని కోరారు.

# జగిత్యాల వార్త


## బిఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ కార్యకర్తలు చేరిక

**ఎండపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన ఎస్ఆర్ గార్డెన్ రాజారాంపల్లెలో జరిగిన కార్యక్రమంలో ఎండపల్లి మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో గుల్లకోట గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ,వివిధ పార్టీల నుండి 100 మంది బిఆర్ఎస్ పార్టీలోకి రావడం జరిగింది.కెసిఆర్ పథకాలకు ఆకర్షితులై అలాగే మంత్రి కొప్పుల ఈశ్వర్ అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరడం జరిగిందని వారు తెలపడం జరిగింది.అలాగే చర్లపల్లి గ్రామం నుండి 30 మంది చేరికలు జరిగాయి.చేరిన నాయకులు ధర్మపురి కొమురయ్య అమర కొండ లచ్చయ్య మడప బ్రహ్మయ్య చీకటి శ్రీనివాస్,లక్ష్మణ చారి గణేష్,గంగయ్య,గోపాల్ రెడ్డి,నర్సయ్య,ఎండి నాసర్,గుంటుకుల ప్రభాకర్,గుజ్జేటి భూమయ్య,పొన్నం వంశీగౌడ్,కొమురయ్య, రాకేష్, భాస్కర్,రామస్వామి,వెంకటస్వామి తిరుపతి,రాజేశం, నాగరాజు,దేవయ్య, లింగయ్య,శ్రీనివాస్ 130 మంది నాయకులు పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్,పడిదం వెంకటేష్, ఎంపిపి కునమల్ల లక్ష్మిలింగయ్య,అధికార ప్రతినిధి ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్,ప్యాక్స్ చైర్మన్ గూడా రామ్‌రెడ్డి,ఏలేటి కృష్ణారెడ్డి,గెల్లు శేఖర్,మారం జలేంధర్‌రెడ్డి,రేండ్ల కృష్ణ వనం రమణ చేరే శ్రావణ్,శ్రీనివాస్, తిరుపతి,మల్లేష్,రాజు,శ్రీనివాస్,పాల్గొన్నారు.

## కెజిబివి ఉపాధ్యాయులకు టైం స్కేల్ వర్తింపజేయాలి

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధన సిబ్బందికి కనీస వేతనం వర్తింపజేయాలని పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పిఆర్టీయుటిఎస్ సభ్యత్వ నమోదులో భాగంగా గొల్లపల్లి మండలం కెజిబివి మోడల్ స్కూల్ వెనుగుమట్ల గొల్లపల్లి చిల్వాకోడూర్, రాఘవ పట్నం,ఇబ్రహీంనగర్,చందోళి,రంగదామునిపల్లి,పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయుల వలె కెజిబివి ఉపాధ్యాయులకు సెలవులు వర్తింపజేయాలని వారు కోరారు.రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు,ఎవిఎన్ రాజు మండల అధ్యక్షులు మల్లేషం,ప్రధాన కార్యదర్శి ఉమేష్,జిల్లా బాధ్యులు వసంత రావు,సుదర్శన్,మండల బాధ్యులు దేవేంధర్, గంగాధర్, శ్రీనివాస్,ప్రశాంతి, ప్రశాంత్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఎంఈవో జ్యోతి

**కొడిమ్యాల,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని ఫర్టిలైజర్స్ షాపులను సోమవారం మండల ఎంఈవో పార్లపెల్లి జ్యోతి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ వివరములు ఎంక్వయిరీ చేయడం పర్టిలైజర్ శాంపిల్ సేకరించి టెస్ట్ కోసం ల్యాబ్‌కి పంపించడం జరిగింది.ఫర్టిలైజర్ తప్పకుండా సరైన ధరలకే రైతులకు అమ్మాలని కోరారు.స్టాక్ రిజిస్టర్ ప్రతిరోజు వివరములు నమోదు చేయాలని హెచ్చరించడం జరిగింది.

## మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌ను కలిసిన కమిషనర్ అనిల్‌బాబు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనిల్‌బాబు మున్సిపల్ చైర్‌పర్సన్ గోలి శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ప్రజలను అప్రమత్తం చేయడంతోనే ప్రాణనష్టం తప్పింది

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



భారీ వర్షాలలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతోనే ప్రాణనష్టం తప్పిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వాగు కట్టలు,రోడ్లు తెగిపోవడం,పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడం వల్ల రైతులకు తీవ్రనష్టం వాటిల్లగా ఆయా ప్రాంతాలను మంగళవారం పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ నష్టాన్ని త్వరగా అంచనా వేసి,తెగిపోయిన కట్టలు,రోడ్లకు త్వరితగతిన తాత్కాలిక మరమ్మత్తులు చేయాలని అదికారులని ఆదేశించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు నెలల్లో పడాల్సిన వర్షం 8 రోజుల్లో పడడం వల్లతీవ్ర నష్టం వాటిల్లింది.రాయికల్‌లో 180 శాతం, జగిత్యాల 102 శాతం,సారంగాపూర్‌లో 33 శాతం, బీర్పూర్‌లో 35 శాతం అధికవర్షాలు కురవడం జరిగిందన్నారు.అంతర్గాం ఒడ్డెర కాలనీ గ్రామంలో గతంలో నీటి కొరత ఉండేది కానీ నేడు ఆ పరిస్థితి లేదని,భారీ వర్షాల వల్ల ప్రజలను అప్రమత్తం చేయడం వల్ల ప్రాణనష్టం తప్పిందని అన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్ల చెవులు,వాగులు,కబ్జాకు గురయ్యాయి.అధికారులు ఇప్పటికీ పంట నష్టాన్ని అంచనా వేశారని,నష్ట పరిహారం వచ్చేవిధంగా కృషి చేస్తామని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలకు ఎవరు అతీతులు కారని,చెరువులు వాగులు కబ్జాకు గురి కాకుండా రైతులు చూడాలని ప్రభుత్వం అన్ని చేయలేదని అన్నారు.స్వచ్ఛందంగా ప్రజలు,రైతులు సహకారం ఉండాలని అన్నారు.వెంట రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి, సర్పంచ్ బోనగిరి నారాయణ,ఎంపిటిసి శ్రీనివాస్,ఉప సర్పంచ్ శేఖర్‌రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు స్వామిరెడ్డి,నాయకులు రాజీరెడ్డి, గంగాధర్,శ్రీనివాస్,మల్లేషం,శేఖర్,సాయి పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని అలవర్చుకోవాలి

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



విద్యార్థి దశ నుంచే సేవాభావాన్ని అలవర్చుకుంటూ,పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి విద్యార్థి హరితహారం కార్యక్రమంలో ఒక్కో మొక్కను నాటాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళవారం రోటరి క్లబ్,ఆపి,రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు దివ్యాంగులకు వీల్‌చైర్‌లను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు.మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్‌తో పాటు రోటరి ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మంచాల కృష్ణ,అసిస్టెంట్ గవర్నర్ సిరిసిల్ల శ్రీనివాస్,అధ్యక్ష,కార్యదర్శులు ఏవి ఎల్ ఎన్‌చారి,ఎన్.రాజు,జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్,మున్సిపల్ కమిషనర్ జి అనిల్‌కుమార్,డిఈ రాజేశ్వర్, మున్సి పల్ ఎన్విరాఆన్మెంటల్ ఇంజనీయర్ శ్రీకాంత్‌తో పాటు కళాశాల ప్రిన్సిపల్ వై.సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ పడాల తిరుపతితోపాటు వార్డు కౌన్సిలర్ చుక్క నవీన్,ఇతర వార్డు కౌన్సిలర్ మల్లికార్జున్ తదితరులు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.ఇంకా కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సతీమణి రాధికతో పాటు మంచాల జయ, వసంతెవిఎల్ఎన్ చారి, కరీంనగర్ రోటరీక్లబ్ అధ్యక్షుడు పట్నం వేణుగోపాల్, సామాజిక కార్య కర్త ఉత్తూరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ రోటరి క్లబ్,ఆపి,రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో చేపడు తున్న సామాజిక కార్యక్రమా లను అవగాహన చేసుకుంటూ పర్యావరణ పరిరక్షణలో విద్యార్థిని, విద్యార్థులు తమ భాగస్వామ్యాన్ని విస్మరించకుండా సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. అలాగే ముఖ్యమంత్రి కెసిఆర్ విద్యారంగం అభివృద్ధి కోసం చేస్తున్న కృషి గొప్పదన్నారు.అనంతరం కళాశాల ఆవరణలలో మొక్కలు నాటారు.

## ఉపాధ్యాయ ఉద్యోగులకు మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలి

**జగిత్యాల,ప్రభాతవార్త :**



టిఆర్టీయుటిఎస్ సభ్యత్వ నమోదు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ధర్మపురి మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రాజేంధర్‌రెడ్డి,దత్తాద్రి ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథిమిక పాఠశాల తిమ్మాపూర్‌లో ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి విచ్చేసిన పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వర్క్ అడ్జస్మెంట్లు ఆఫి రేషనలైజేషన్ చేసి బదిలీలు,పదోన్నతులు చేపట్టాలని,పిఆర్సీ కమిషన్ వెంటనే,మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.2003 సిపిఎస్ ఉపాధ్యాయులకు ఒపిఎస్ సాధించే వరకు కృషి చేస్తామని తెలియజేశారు.ఈ హెచ్ ఎస్ కార్డు కూడా త్వరలో ఇంప్లిమెంట్ అయ్యే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు.పిఈటీ పండిట్ పోస్టులు అప్ గ్రేడేషన్,ట్రాన్స్పోర్ట్స్ ప్రమోషన్స్,317 జివో ద్వారా ఇబ్బంది పడ్డ ఉపాధ్యాయులు సమస్యలను సాధిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు కొలిచాల సత్యరాజ్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మచ్చ రాజశేఖర్,రి సీనియర్‌నాయకులు కస్తూరి వేణుగోపాల్ పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనిల్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా అనిల్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.వరంగల్ మహానగర పాలక సంస్థలలో సూపరిండెంటెంట్ క్యాడర్లో విధులు నిర్వర్తిస్తున్న అనిల్‌కు జగిత్యాల మున్సిపల్ కమిషనర్‌గా ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది.బాధ్యతలు స్వీకరణకు ముందు అనిల్,జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష,అదనపు కలెక్టర్‌లు దివాకర్,బిఎస్ లతలను మర్యాదపూర్వకంగా కలిశారు.

## పిట్టల ఎల్లయ్యపల్లిలో గడపగడపకు విజ్జన్న

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ - పల్లె పల్లెకు విజ్జన్న అనే నినాదంతో పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పేద ప్రజల ఇంటి నిర్మాణానికి రూ. 5లక్షలు అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, మంగళవారం సాయంత్రం ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో పాదయాత్రగా ప్రతి గడప గడపకు వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజలతో అడుగులో అడుగు వేసుకుంటూ పాదయాత్ర చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు ఇబ్బందులు రాకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, పుప్పాల శంకర్, పెద్దపల్లి కొమురయ్య, యాదగిరి సమ్మయ్య, వేల్పుల కిష్టస్వామి, యాదగిరి నరేష్, రాగిడి రవీందర్ రెడ్డి, అంకం రమేష్, అంబాల కొమురయ్య, నీర్ల శ్రీనివాస్, రెడ్డి రజనీకాంత్, అల్లా సుమన్ రెడ్డి, గోసిక రాజేశం, చొప్పరి రాజయ్య, గడిగొప్పుల సంతోష్, నాగపూర్ రవి, నోముల సాగర్ రెడ్డి, బండ నిఖిల్, కంకణాల భాస్కర్ రెడ్డి, రవి, బండి రాజ్ కుమార్, వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కారంలో పౌర హక్కుల దినోత్సవం

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం లక్కారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ శ్రీధర్ ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నివారణ, అంటరాని తనం నిర్మూలనపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో దళితుల పట్ల చిన్న చూపుతో వ్యవహరించిన, రెండు గ్లాసు విధానాన్ని పాటించిన, ఆలయాల్లో ప్రవేశం నిరాకరించిన చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అత్తె లలిత, పోలీస్ సిబ్బంది గ్రామస్తులున్నారు.



మెటుపల్లి వార్త

# పారిశుద్ధ్య కార్మికుల గోడు ప్రభుత్వానికి పట్టదా...?

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : పారిశుద్ధ్య కార్మికుల గోడు ప్రభుత్వానికి ఎందుకు పట్టడం లేదని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పట్టణంలోని టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో ప్రతి ఉదయం పారిశుద్ధ్య కార్మికులు, పారిశుద్ధ్య పనులు చేపట్టనిదే రోజులు గడవడం లేదని తెలిపారు. సుమారు గత 20 నుంచి 30 సం.ల వరకు పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. ఇతర ప్రభుత్వ విభాగాల్లోమా త్రం 15సం.ల సర్వీస్ పూర్తి చేసుకుంటే వారిని రెగ్యులర్ చేస్తారాని, కానీ ఎవరూ చేయని పారిశుద్ధ్య పనులను చేస్తున్న కార్మికులను ప్రభుత్వం ఎందుకు చులకనగా చూస్తుందని ప్రశ్నించారు. మున్సిపల్ నుండి మొదలుకుని ప్రతి ప్రభుత్వ అధికార పార్టీ రాజకీయ నేతల కార్యక్రమాలకు సైతం పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల గోడును పట్టించుకోవడం లేదన్నారు. అలాగే పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాన్ని సైతం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సంవత్సరంలో అవసరమైన యూనిఫాంలో, షూస్, చేతికి గ్లౌస్‌లను పంపిణీ చేయడం లేదని మురికి కాలువలో చెత్తను తీయడం లేదన్నారు. రోడ్లను అవసరమైన పరికరాలను సైతం ఇవ్వడం లేదని విమరిశించారు. ఎన్నో ఏళ్ళుగా పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముద్దం ప్రశాంత్, కోరె రాజ్‌కుమార్, రవి కిషోర్, ఎండి సమీర్, కల్లెడ జీవన్, ఎండి అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎస్ఐ మహేందర్‌పై ఎస్సీ కమీషనర్‌కు ఫిర్యాదు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తనను అకారణంగా తహశీల్దార్ ముందు బైండోవర్ చేసిన పెద్దపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ సుల్తానా బాద్‌కు చెందిన కౌలు రైతు ఆరెపల్లి రాకేష్ అనే యువకుడు ఎస్సీ, ఎస్టీ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హనుమంతునిపేటకు చెందిన మాధవరావు అనే రైతు భూమిని కౌలుకు తీసుకొని సాగు చేస్తుండగా, సిదిరాల రాజేశ్వర్ రావు, కదారి లక్ష్మి, ఎరువెల్లి వేణుగోపాల్ అను వ్యక్తులు తమ అనుచరులతో కలిసి తనపై దాడికి ప్రయత్నించి, తిరిగి తనపైనే తప్పుడు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపాడు. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ మహేందర్ తగు విచారణ జరపకుండా ఏకపక్షంగా వ్యవహరించి, తనను దుర్భాషలాడి, తహశీల్దార్ ముందు బైండోవర్ చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో న్యాయం కోసం రాష్ట్ర డిజిపికి సైతం ఫిర్యాదు చేసినట్లు రాకేష్ వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరాడు.

## పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లనులబ్దిదారులకు ఇవ్వకుంటే ఎమ్మెల్యే ఇళ్లును ముట్టడిస్తాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను 10 రోజులలో లబ్దిదారులకు ఇవ్వకుంటే ఎమ్మెల్యే ఇళ్లను ముట్టడిస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీలారపు పర్వతాలు, పట్టణ అధ్యక్షులు రాజం మహంత కృష్ణ హెచ్చరించారు. బిజెపి పెద్దపల్లి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కూనారం రోడ్డులో కట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రభుత్వం లక్కీ డ్రాలో ఎంపిక చేసిన లబ్దిదారులతో కలిసి సందర్శించేందుకు వెళ్తున్న బిజెపి నాయకులను అక్రమంగా దారి మధ్యలో ఆపి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించి, ఏళ్ల గడుస్తున్న ఇప్పటి వరకు నియోజక వర్గంలో ఒక్కరికీ కూడా డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయలేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత అంటూ జబ్బలు చరుస్తూ ఉన్నారు కానీ నియోజక వర్గంలో ఎంత మందికి ఇళ్లు ఇప్పించారని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే ఇంకో పది రోజుల్లో ఎంపిక చేసిన లబ్దిదారులకు ఇళ్లను మంజూరు చేయని యెడల బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యేను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు దాడి సంతోష్, తంగెడ రాజేశ్వర్ రావు, పోల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, కూకట్ల నాగరాజ్, కరేంగుల శ్రీనివాస్, చిలువేరు సంపత్, వెల్పుల రాజన్న పటేల్, కట్కూరి సంపత్ రెడ్డి, రాజు, ఎర్రోళ్ల శ్రీకాంత్, గుర్ల సతీష్, వెల్పుల రమేష్, పెంజర్ల రాకేష్, భూషణవేని వేణు, శివన్న, కార్తీక్, కుమార్, ముంజ రాజేంద్ర ప్రసాద్, సంపత్, బద్దుపల్లి అంజి, ప్రభాకర్, చిత్తవేన సదయ్య, శివ తదితరులున్నారు.

## పంచాయితీ కార్మికురాలికి ఆర్థిక సాయం అందజేత

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పని చేస్తున్న గద్దం మురళి ఇద్దరు ప్రమాదవశాత్తు బండి పై నుండి క్రింద పడి గాయాలపాలై తీవ్ర అవస్వస్థకు గురయ్యారు. వీరి కు టుంబం కడు పేదరికం కావటంతో వారికి ఇబ్రహీంపట్నం పంచాయితీ కార్యదర్శి అసోసియేషన్ అధ్యక్షుడు, సామాజిక సేవకులు, వేములకుర్తి గ్రామ పంచాయితీ కార్యదర్శి గుడూరు శ్రీకాంత్ ఆధ్వర్యంలో మిత్రుల సహకారంతో విరాళాలు సేకరించి రూ.25వేలు మంగళవారం బాధిత కుటుంబానికి ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి తిప్పిరి రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ వెల్ఫేర్ యూనియన్ అధ్యక్షుడిగా గణేష్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ వెల్ఫేర్ యూనియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ఏర్పడింది. కాగా నూతన అధ్యక్షుడిగా ఏశమేని గణేష్, ఉపాధ్యక్షులుగా జనగాం రమేష్, పొన్నాల ఎల్లేష్, ప్రధాన కార్యదర్శిగా బీజనపల్లి మనోహర్, కోశాధికారిగా మాతంగి శ్రావణ్, సహాయ కార్యదర్శిగా గద్దం రమేష్, రాజారావు నరహరి, కార్యదర్శిగా ఎస్కే గౌస్, రైటర్‌గా అంకమల్ల మల్లేష్, కార్యవర్గ సభ్యులుగా సోను, దొమ్మటి నర్సాగౌడ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## గురు గోవింద్ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని 8వ వార్డులో గురు గోవింద్ సింగ్ గురుద్వార్ ఆలయ నిర్మాణానికి మంగళవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మంగళవారం భూమిపూజ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. టిఆర్ఎస్ పాలనలో అన్ని కుల సంఘాల అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్ ఛైర్మెన్ బోయినపల్లి చంద్రశేఖర్‌రావు, నాయకులు నర్సాగౌడ్, మాసం గంగారెడ్డి, ధాత్రిక భూమేశ్వర్, చరణ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్ర పటానికి ఆర్టీసి ఆధ్వర్యంలో పాలాభిషేకం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

టిఎస్ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లు సిఎం కెసిఆర్ కెబినేట్ సమావేశంలో ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని ఆర్టీసి డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు, కార్మికులు సిఎం కెసిఆర్ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఇప్పటికైనా ఆర్టీసి కార్మికుల సమస్యలను అర్థం చేసుకుని ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. ఇందుకు గాను ప్రభుత్వానికి, సిఎం కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## " వార్త "వాట్సప్ గ్రూప్ ఆధ్వర్యంలో..... బాధిత నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన శనిగరం ఆంజనేయులు అనే యువకుడు గత ఏప్రిల్ నెలలో గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని చలించి పోయిన చిగురుమామిడి వార్త అనే వాట్సప్ గ్రూప్ సభ్యులు తోచినంతలో బాధిత నిరుపేద కుటుంబానికి ఆత్మీయ ఆర్థిక సాయం అందజేద్దాం అని తలచి రూ: 30,400 కలెక్ట్ చేసి మంగళవారం రోజున మృతుడి కుటుంబ సభ్యులకు గ్రూప్ మిత్రుల ఆధ్వర్యంలో అందజేసినట్లు గ్రూప్ అడ్మిన్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ శ్రీమూర్తి రమేష్ మాట్లాడుతూ సోషల్ మీడియా వాట్సప్ గ్రూప్ ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక నగదు సాయం అందించడం గొప్ప విషయమని ఈ సందర్భంగా వార్త గ్రూప్, సభ్యులను వారు అభినందించారు. గతంలో చాలా కుటుంబాలకు ఆర్థిక సాయం చేసే అవకాశం రావడం సంతోషకరమని, గ్రూప్ సభ్యుల సహకారంతో సామాజిక సేవ చేసే అదృష్టం కలగడం, భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేయటానికి వార్త గ్రూప్ సభ్యులం సిద్ధంగా ఉన్నామని గ్రూప్ అడ్మిన్ పత్తెం రమేష్ తెలుపుతున్నారు. త్వరలో ఇదే గ్రూప్ ద్వారా నేత్రదానం, అవయవదాన కార్యక్రమం కూడా చేపట్టబోతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు కంది శంకర్, గుజ్జుల తిరుమలరెడ్డి, ముక్కెర సదానందం, తాటికొండ సందీప్‌రెడ్డి, పైడిపెల్లి శ్రీనివాస్, బెజ్జంకి రాంబాబు, అన్నాడి మల్లిఖార్జున్‌రెడ్డి, గ్రామస్థులు నర్సయ్య, కొమురయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో ఎరుకల సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణను గవర్నర్ కోట ఎమ్మెల్సీగా ప్రకటించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ల చిత్రపటాలకు కౌన్సిలర్ అంగడి పురుషోత్తం ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ మేరకు మెట్‌పల్లి ఎరుకల సంఘం తరుపున కెటిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగడి పెద్ద పోచయ్య, కవి లక్ష్మణ్, జియ కాంతం, అంగడి ధనుంజయ్, జియా దశరథం, అంగడి తిరుపతి, లోకిని సునిత్, లోకిని రవీందర్, అంగడి రాజశేఖర్, పాలకుర్తి రాములు, అంగడి పోసాని, లోకిని లక్ష్మి, సుజాత, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్‌లో అవుట్ సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని రామగుండం కార్పొరేషన్ అవుట్ సోర్స్ వర్కర్స్ జెఎసి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్‌కు మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. కార్పొరేషన్‌లో 569 మంది ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఔట్ సోర్సింగ్ కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని, వినతి అందజేసిన వారిలో జెఎసి నాయకులు బండారి రవి, శశి కుమార్, ఆదేపు శ్రీనివాస్, అశోక్, రాజబాబు, ఈసబ్, ఉమా మహేశ్వర్, మెట్టు శ్రీనివాస్, ఉదయ్, సునీల్, కనకయ్య, రాయమల్లు, మంతిని లింగయ్య, రూప, ముంతాజ్, పద్మ, లక్కం శంకర్, సురేందర్, రాజేందర్ తదితరులున్నారు.

# రామగుండం బల్దియా ముందు కాంగ్రెస్ పార్టీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఫ్లోర్ లీడర్ పలువురు నాయకులు ధర్నా చేశారు. మంగళవారం జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆదేశాల మేరకు ఈ ధర్నా నిర్వహించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని వివిధ డివిజన్లలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ఇస్తాన్న రూ.100 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ప్రధాన ద్వారా ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్పొరేటర్లు మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో నిధులు లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, పురపా లక శాఖ మంత్రి కెటిఆర్ కార్పొరేషన్‌కు ఇస్తానన్న 100 కోట్ల నిధులు వెంటనే విడుదల చేసి అభివృద్ధి సహకరించాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ఎమ్మెల్యే అసమర్థత వల్ల కార్పొరేషన్ అభివృద్ధికి నోచుకోలేక పోతున్నదని, కెసిఆర్, కెటిఆర్ వద్దకు వెళ్లి సెల్ఫీలకే పరిమితమైన ఈ ఎమ్మెల్యే, కార్పొరేషన్ అభివృద్ధి వంద కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించాలని, లేని పక్షంలో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆందోళన కారులు ఎమ్మెల్యే, మేయర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్‌కు వినతి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, ఆకర్పొరేటర్లు ముస్తాఫా, గాదం విజయ, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, సనా ఫక్రుద్దీన్, నాయకులు కల్వ లింగస్వామి, మాదరబోయిన రవి కుమార్, పెండ్యాల మహేష్, గట్ల రమేష్, నజీమోద్దీన్, కొటం సతీష్, సుతారి లక్ష్మణ్ బాబు, దూలికట్ట సతీష్, కిరణ్, ఆదేపు దశరథం తదితరులున్నారు. వీరితోపాటు యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ తోపాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలున్నారు.

## అక్రమ సంపాదనతో దేశాన్ని ఏలాలన్న దుర్మార్గపు ఆలోచనతో ఉన్న కెసిఆర్

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



లక్షల కోట్ల కుంభ కోణాలకు పాల్పడి తెలంగాణ ప్రజలను బొంద పెడుతూ అక్రమ సంపాదనతో భారత దేశాన్ని ఏలాలన్న దుర్మార్గపు ఆలోచనతో సిఎం కెసిఆర ఉన్నారని, ఆయన కుటుంబ పాలనను, పాలకుల తీరును కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ తీవ్రంగా ఖండించారు. గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణ రాష్ట్రం మొత్తం అతలాకుతలం అయ్యిందని, దాదాపు 60 మంది భారీ వర్షాల, వరదలకు, ప్రకృతి వైపరిత్యానికి మృత్యువాత పడ్డారని, రైతులు పెద్ద ఎత్తున పంటలు నష్టపోయారని, నిరుపేదల ఇండ్లు, గుడిసెలు కూలి పోయాయని, పశువులు, కోళ్లు, గొర్రెలు వేల సంఖ్యలో మరణించాయని, రోడ్లు, వంతెనలు చాలా వరకు దెబ్బ తిన్నాయని, ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు ఉంటే నిన్న జరిగిన క్యాబినేట్ మీటింగ్‌లో సిఎం కెసిఆర్, మంత్రులు కనీసం కూడా స్పందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరణించిన వారికి కనీసం సంతాపం కూడా ప్రకటించలేదని, వరద బాధితులకు ఎలాంటి పరిహారం అందిస్తామని కూడా సూచన కూడా మాట్లాడలేదని, చివరకు వరద ప్రాంతాలను సందర్శించకుండా ఊరికే మీడియా ముందు ప్రగల్భాలు పలుకుతూ పూర్తి స్థాయిలో సమస్యలను విస్మరించి, రైతులను చులకనగా చూసి, చూస్తూ మహారాష్ట్రకు వెళ్తున్నారని అన్నారు. నష్టపోయిన కుటుంబాలపై వెంటనే క్షేత్ర స్థాయిలో సర్వే చేయించి, ఆదుకోవాలని, లేకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని అన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త.



శ్రీ విఘ్న రాజా ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బస్టాండ్ యూనియన్ నూతన కార్యవర్గం మంగళవారం ఎన్నికయ్యింది. అధ్యక్షులుగా కడార్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ఆసంపల్లి తిరుపతిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, నాయకులు తానిపర్తి గోపాల్ రావు, దయానంద్ గాంధీ తదితరులున్నారు.

## తపాల శాఖ ప్రమాద బీమా పాలసీలతో జీవితం ధీమాగా ఉంటుంది

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తపాల శాఖ ప్రమాద బీమా పాలసీలతో జీవితం ధీమాగా ఉంటుందని తపాల శాఖ సహాయ పర్యవేక్షకుడు పెద్దపల్లి డివిజన్ ఎస్పి పసునూరి ప్రభాకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని తురకల మద్ది కుంట గ్రామ సమీప వాసుల కోసం తపాలా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో రూ.10లక్షల ప్రమాద బీమా పాలసీలకు అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా పెద్దపల్లి డివిజన్ ఎస్పి పసునూరి ప్రభాకర్, పోస్టల్ ఇన్‌స్పెక్టర్ మోహన్, ఎంఓ సత్యనారాయణ, ఐపిపిబి మేనేజర్ శ్రీనివాస్, జియో నాగరాజు, తురకల మద్దికుంట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శంకరయ్య గ్రామ ప్రజలకు తపాలా శాఖ ప్రమాద బీమా పాలసీపై అవగాహన కల్పించారు. ఇటీవల ఆవుల మహేందర్ పిడుగు ప్రమాదంలో మృతి చెందగా, ఆయనకు మంజూరైన 10లక్షల రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ముత్యాల రాజయ్య, సర్పంచ్ తంగేళ్ల జయప్రద సంజీవ రెడ్డి, ఏఈవో అలవేణి, సిబ్బంది ఉన్నారు.

## ఓసిపి 5లో జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాలపై హైకోర్టులో విచారణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని మేఘా ఓసిపి 5లో ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నియమ, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తూ గోదావరిఖని ప్రజల ఇబ్బందులు కలుగుతున్న తరుణంలో స్థానిక సామాజిక వేత్త మద్దెల దినేష్, మరికొంత మంది స్థానికులు హైకోర్టులను ఆశ్రయించడం జరిగింది. ఓసిపి 5లో జరుగుతున్న మైనింగ్ కార్యకలాపాలపై హైకోర్టులో విచారణ కొనసాగుతుందని మద్దెల దినేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 16లోపు డిజిఎంఎస్ పూర్తి విచారణ చేసి, కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. అదేవిధంగా తన తరుపున న్యాయవాదులు సీనియర్ కౌన్సెల్ ఎ.రవీందర్ రెడ్డి, కౌన్సెల్ సావన్ చక్రర్తి, ఓసిపి 5 కలుషిత నీరు వల్ల ఇటీవల చెరువులో చేపలు మృతి చెందడం జరిగిందని హైకోర్టు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, దీనిపై ప్రత్యేక పిటిషన్ దాఖలు చేస్తే స్వీకరిస్తామని కోరిందని ఆయన తెలిపారు.

## యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ గ్రంథాలయ భవనాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్‌గౌడ్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ దేవా సతీష్‌రెడ్డి సహకారంతో గ్రామంలోని నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఈ గ్రంథాలయ భవనాన్ని పబ్లిక్ రీడింగ్ రూమ్‌గా మార్చి, ఫర్నిచర్, బుక్స్, డైలీ పేపర్స్, విద్యార్థులకు కాంపిటీషన్ బుక్స్ అన్ని రకాల సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామానికి విచ్చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్‌గౌడ్‌కు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ దేవా సతీష్‌రెడ్డి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సుడా డైరెక్టర్ నేతి రవికుమార్, గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోల నాగరాజు, ఆకుల బాపురావు, పాండ్రాల కనుకరాజేశం, మద్ది నాగరాజు, రామయ్య పాల్గొన్నారు.




## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**-బిజెవైఎం జిల్లా ఇంచార్జి వెంకట్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెవైఎం జిల్లా ఇంచార్జి వెంకట్ కార్యకర్తలకు సూచించారు. బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మాట్లాడుతూ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుక వెళ్లలని అన్నారు. కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బూర విష్ణు, పర్శరాం, వంగ అనిల్ కుమార్, మహేష్, నాగరాజు, రాజశేఖర్, భాస్కర్ అంజనేయిలు, రాజిరెడ్డి, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



నేతన్నలకు భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని టిఎస్‌పిటిడిసిఎల్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ అన్నారు. మంగళవారం నేతన్నలకు అవగా హన సదస్సు జౌళి శాఖ అధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నేతన్నలకు నేతన్న బీమా, యారన్ సబ్సిడి, నేతన్నలకు చేయుత పథకాలు, చేనేత మిత్ర పథకాలను అముల చేయడం జరిగిందని అన్నారు. నేతన్నలకు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, అర్‌డిడి వరంగల్ అశోక్ రావు, చేనేత జౌళిశాఖ ఏడి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్యాలయంలో అడ్మినిస్టేషన్ అధికారిగా విజయ్‌కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం అడ్మినిస్టేషన్ అది. కారిగా విజయ్ కుమార్ ని నియమించినట్లు ప్రభుత్వం మంగళ వారం ఉత్తర్వులు జారి చేశారు. గతంలో సిరిసిల్ల తహశీల్దార్ గా విజయ్ కుమార్ విధులు నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయం ఎవో గా బాధ్యతలు స్వీకరించారు. అనం తరం కరీంనగర్ ఎమ్మార్వోగా కేటాయించడం జరిగింది.

## కేసిఆర్, కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



తెలంగాణ ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసినందుకు సిరిసిల్ల డిపో ఆధ్వర్యంలో కేసిఆర్ కేటిఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులందరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, జిందం చక్రపాణి, బిఆర్ఎస్ కార్మికవిభాగం వెంగళ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2లో 89శాతం బొగ్గు ఉత్పత్తి

## ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జీఎం ఎ.మనోహర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త: 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 29,14,900 టన్నులకు గాను 25,88,021 టన్నులతో 89శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు సింగరేణి ఆర్జీ 2 జీఎం ఎ.మనోహర్ వెల్లడించారు. మంగళవారం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జులై మాసానికి సంబంధించి ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డెన్ వెలికి తీత, రవాణా వివరాలను ఆయన వెల్లడించారు. ఓబి 82శాతం సాధించినట్లు తెలిపారు. అలాగే భారీ ఎత్తున కురిసిన వర్షాల కారణంగా జులై మాసంలో 6,30,500 టన్నులకు గానను 3,53,425 టన్నులతో 56శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని భూగర్భ గనుల కంటే అత్యధికంగా వకీలుపల్లి గని 30,500 టన్నులకు గాను 37,500 టన్నులతో 123శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వకీలుపల్లి గని ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. వర్షాలు లేని రోజుల్లో ఎక్కువ పని గంటలు ఉత్పత్తి సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని వారు ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ఓసిపి 3 పివో మధుసూదన్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ,



డిజిఎం ఐఈ మురళీకృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డివైఎస్ఎం తిరుపతి రెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్ తదితరులున్నారు.

# పేద ప్రజలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ప్రభాత వార్త: పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సిఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని పలు వార్డులలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన రోగులకు ఆసుపత్రిలో వైద్య చికిత్సకు పెట్టిన వైద్య ఖర్చులు వారికి భారం కాకూడదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఖర్చుల నిమిత్తం రోగులకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్న సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. పట్టణంలోని పలు వార్డులకు చెందిన లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జడ్పిటిసి డాక్టర్ శ్రీరాం శ్యాం, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, గాజుల భాస్కర్, దిడ్డి రామ్ మోహన్, జుగురు సదానందం, పాతకాల రమేష్, దయ్యాల శ్రీనివాస్, ఇతర కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు భోగం వెంకటేష్, మైస మహేందర్, వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ శిక్షణకు

# లా గ్రాడ్యుయేట్లు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. ఆగస్టు 10లోపు బిసి వర్గానికి చెందిన న్యాయ శాస్త్ర పట్టభద్రులు అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని బిసి వర్గానికి చెందిన శిక్షణ పొందుతున్న న్యాయ శాస్త్ర పట్ట భద్రుల నుంచి 2023-24 సంవత్సరంకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందేందుకు నాలుగు స్థానాలను కేటాయించడం జరిగిందని, పెద్దపల్లి జిల్లా బిసి వర్గానికి చెందిన అర్హత కలిగిన లా గ్రాడ్యుయేట్స్ నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అభ్యర్థుల వయస్సు 01 జూన్ 2023 నాటికి 23 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయస్సు లోపు ఉండాలని, బార్ కౌన్సెల్‌లో సభ్యత్వం పొంది ఉండాలని, అభ్యర్థి గత సంవత్సరంలో ఈ సౌకర్యం వినియోగించుకొని ఉండరాదని, గ్రామీణ ప్రాంతంలో లక్షా 50వేల లోపు, పట్టణ ప్రాంతంలో రెండు లక్షల లోపు వార్షిక ఆదాయం మించరాదని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత నమూనాఫారాలలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయం పెద్దపల్లి నుంచి ఆగస్టు 2 నుంచి పంది, పూర్తి చేసిన దరఖాస్తు ఆగస్టు 10లోగా పూర్తి సర్టిఫికేట్స్ పాస్ పోర్టు సైజ్ ఫొటోతో జత చేసి సమర్పించాలని తెలిపారు. అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ శిక్షణకు సంబంధించి పూర్తి సమాచారం కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం రూం నెంబర్ 232లో సంప్రదించాలని రంగారెడ్డి తెలిపారు.

# వరదలతో నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన చల్లా



మంథని రూరల్ - ప్రభాతవార్త: భారీ వర్షాలు వరదలతో తీవ్రంగా నష్టపోయిన మంథని మండలంలోని నాగెపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాలను మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భ ంఆ గ్రామాల్లో ఆయన పర్యటించి వరదల్లో నష్టపోయిన పలుకుటుంబాలను పరామర్శించి వారికి ప్రభుత్వం పరంగా ఆదుకునే విధంగా చూస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో వరదలకు ఇండ్లలోని నీళ్ల చేరి నష్టపోయిన వారిని చేరదీసి అధైర్యపడవద్దని ముఖ్యమంత్రి కెసిఆర్ అందరికి అండగా ఉంటాదని ప్రభుత్వం నుండి సహాయం అందుతుందని ఆయన వారికి ధీమా ఇచ్చారు. ఈ సందర్భంగా వరద భాదితులు కిరాణసామాగ్రి, బియ్యం కొనుగోలు చేసుకోవటానికి ఆయన పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ దబ్బెట తిరుపతి, బిఆర్ఎస్ నాయకులు అల్లాఫుద్దీన్, ఎంపిటిసి బండం రాజమణి లక్ష్మీనారాయణ, చీర్ల బాపురెడ్డి, బొమ్మ లక్ష్మీనారాయణ,కుంభం శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, దుర్గం మల్లయ్య, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహణ

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. పెద్దపల్లి జిల్లాలో ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు జిల్లాలో 336 బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఇప్పటి వరకు 64వేల 743 మందికి ఫీవర్ సర్వే నిర్వహించామని, మరింత విస్తృతంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫీవర్ సర్వే నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో కళ్ల కలక వ్యాధి వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ఇంటింటా ఫీవర్ సర్వేలో కళ్ల కలక వ్యాధి ఉన్న వారిని గుర్తించి వారికి అవసరమైన యాంటీ బయాటిక్స్ మందులు, ఐ డ్రాప్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రెసిడెన్షియల్, మోడల్ పాఠశాలలు, కేజీబీవిలు, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులందరికీ హెల్త్ చెకప్ నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స



అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాశాఖ అధికారి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ క్యాలెండర్,ప్రాస్పెక్టర్ ఆవిష్కరణ జరిగింది.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓపెన్ స్కూల్ విద్యావిధానం మధ్యలో చదువు మానేసిన విద్యార్థులకు వరంలాంటిదని తెలిపారు. అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల కో ఆర్డినేటర్ చలువజీ నాగేశ్వరరావు, తపోవన్ హైస్కూల్ ఏఐ కో ఆర్డినేటర్ శ్యామ్, ఎస్ఓలు అనుపమ, సత్యనారాయణ,రాజేష్‌లు పాల్గొన్నారు.

# అసలైన అవినీతిపరులను విడిచిపెట్టి ప్రశ్నించే గొంతుకలపై మీ ప్రతాపమా...

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్

### అధికార పార్టీలోనే అసలైన అవినీతి పరులు ఉన్నారని ఆరోపణ

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జలగం ప్రవీణ్ మాట్లాడుతూ అవినీతిని, దోపిడీని నిలదీస్తున్నారనే అక్కసుతో కాంగ్రెస్ నాయకులపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. పోలీసు వ్యవస్థను వాడుకొను అన్న మంత్రి తానే స్వయంగా ఈ దాడులకు ఉసిగొల్పడం వెనుక ఆంతర్యం ఏమిటని అని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతుకలను అణగదొక్కాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. వేసుకోవడానికి చెప్పులు లేని వ్యక్తులు, తిరగడానికి సైకిళ్లు లేని వ్యక్తులు కోట్లకు పడగలెత్తి, బతుకమ్మ చీరల స్కీంలో వందల కోట్ల దోపిడీ చేస్తూ భూ ఆక్రమణలు పాల్పడుతుంటే వారి పై చర్యలు ఎందుకు తీసుకుంటలేరని మండిపడ్డారు. ప్రభుత్వ ప్లాట్లలో, డబుల్ బెడ్‌రూం ఇండ్లలో సైతం కమిషన్లు తీసుకుంటున్న అధికార పార్టీ నాయకుల సంగతేంటి అని అన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీ నాయకులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు.




# ప్రైవేటు పాఠశాలలపై ఎంఈవో చర్యలు శూన్యం

వేములవాడటౌన్, ప్రభాతవార్త : ప్రైవేటు పాఠశాలలపై ఎంఈవో చర్యలు శూన్యమని జిల్లా బీసీ విద్యార్థి సంఘం కార్యదర్శి పోతు అనిల్ కుమార్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ఉన్న ప్రైవేటు పాఠశాలలను ఇంతవరకు ఎంఈవో సందర్శించడం లేదని, పట్టణంలో ఉన్న ప్రతి ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులతో విద్యార్థులను మరియు తల్లిదండ్రులను వేధిస్తున్నారని, ఇంతవరకు పాఠశాలలో ఫీజుల బోర్డులు పెట్టలేదన్నారు. వర్షాకాలం దృష్ట్యా నిబంధనల ప్రకారం ఒక క్లాసులో 30 మంది ఉండాలని కానీ ప్రైవేటు పాఠశాలలో ఒక్కా క్లాస్‌లో 70 మందిని కూర్చోబెడుతున్నారన్నారు. పర్మిషన్ లేకుండా వేములవాడలో రెండు ప్రైవేటు పాఠశాలలు నడుస్తున్నా వాటిపై స్థానిక ఎంఈవో వెంటనే ప్రత్యేకంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడుతామన్నారు. స్థానికంగా ఎంఈవో లేకపోవడంతో మండల సమన్వయకర్త ఎంఐఎస్ కోఆర్డినేటర్ సల్మాన్‌కు వినతిపత్రం అందించారు.



# ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

### జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ట్రాఫిక్ నియమాలు పాటించి వాహనాల వేగాన్ని నియంత్రించినప్పుడే రోడ్డు ప్రమాదాలు నివారణ సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు.స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో పోలీస్,సేఫర్ ఇండియన్ రోడ్,ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ అనే ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన,ట్రాఫిక్ నియమాలు పాటించే వారికి బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటించడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకున్నప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించగలుగుతామన్నారు.వేగం కన్నా ప్రాణం మిన్న గమ్యం చేరడం ముఖ్య ఉద్దేశం కాబట్టి ఎంత ఎక్కువ వేగంగా వెళ్లినా ఒక రెండు మూడు నిమిషాల్లో ముందు మాత్రమే చేరుకోగలమని కానీ అది ఏదైనా ప్రమాదం జరిగితే ఒక నిండు జీవితం బలి కావడం జరుగుతుందని కావున ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో వీలైనంత వరకు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని,ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు.దురదృష్టవశాత్తు ఎక్కువమంది యువత రోడ్డు ప్రమాదాల భారీ పడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని ముఖ్యంగా సాయంత్రం 6 నుండి 9 గంటల మధ్యలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే చలనాలు,జరిమానాలు వేసినట్లుగానే సరైన పద్ధతిలో వాహనాలు నడిపిన వారికి బహుమతులు కూడా అందించడం జరగుతుందని దాని ద్వారా ఇతరులు మోటివేట్ అవుతారని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటస్వామి రవీంద్రరెడ్డి,ఎన్జీవో ఓజా,టౌన్ ఇన్స్పెక్టర్ నటేష్,ఇన్స్పెక్టర్ రఫీఖాన్,ట్రాఫిక్ ఎస్సై రామచంద్రం,ఆర్ఎస్సై కృష్ణ,సేఫర్ ఇండియన్ రోడ్,ఇండియన్ యూత్ సెక్యూర్ ఆర్గనైజేషన్ వారి బృందం,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనపై రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్ ప్రెస్ భవన్‌లో మంగళవారం ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీతో రౌండ్ టేబుల్ సమావేశం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మణిపూర్‌లో జరిగిన అమానవీయ ఘటనలపై జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఖైరుద్దీన్ జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ తరపున సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మణిపూర్‌లో మైతి కుకీ వర్గాల మధ్య రెచ్చగొట్టి మైనార్టీ వర్గాలపై జరుపుతున్న హాత్యా కాండ, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు మానవ జాతికే కలం కనిపిస్తూ వచ్చే చర్యలు, మనుషులు చేసే పని కాదని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ యూట్యూబ్‌లో లీక్ అయిన తరువాత, లీక్ చేసిన వ్యక్తిపై దేశద్రోహం కేసు కానీ ఆ దుశ్చర్యలకు పాల్పడిన అమానవీయ సంఘటనలకు కారకులైన వారిపై ఎఫ్ఐఆర్‌లు చేయలేదని, ఉద్దేశపూర్వకంగా చేసిన సంఘటనలకు పశ్చాత్తాపం ఉండదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం కలిసి పనిన పన్నాగంలో భాగమే అని అన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించి మానభంగం చేసి, వారి కనుల ముందు వరాఇ కుటుంబ సభ్యులను చంపడం, మహిళలపై దుశ్చర్యలకు పాల్పడి చంపడం మానవజాతికి సిగ్గు చేటు అన్నారు. ఎడ్ల బండి ఇరుసుకు కందేన ఆయిల్ లాగా ప్రజాస్వామ్యంలో దేశమంతట పెద్ద ఎత్తున ప్రజల గొంతు, ప్రజల నిరసనలు ప్రభుత్వాన్ని కళ్ళు తెరిచేలా చేస్తాయని అన్నారు. శవాలపై పరిపాలించాలని అనే ఆలోచనకు స్వస్తి చెప్పేలా నిరసనలు కొనసాగాలని అన్నారు. ఇ.ఎలీషా మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఒక విలేఖరి కిషన్‌రెడ్డిని ప్రశ్నిస్తే అది నా పరిధి అంశం కాదు అనడం, ఆ విషయం నాకు తెలియదు అని తప్పించుకొని పోవడం ఆలోచిపం తగ్గదని, ప్రపంచం విస్తి పోతున్న ఆ విషయంపై కేంద్ర మంత్రి అయిన కిషన్‌రెడ్డికి తెలియదు అనడం, నా పరిది కాదు అనడం ఎంతవరకు సరైందని, మణిపూర్ లోని దురాగతాలపై నోరు విప్పని ఈనేతల పట్ల తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలన్నారు. సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథ నాయకుడు ప్రసాద్, డేవిడ్ రాజు, క్రిష్టోఫర్, సిపిఐ నాయకుడు పయ్యావుల వాసుదేవరెడ్డి, సురేందర్‌రెడ్డి, బీఎస్పీ పార్టీ నాయకుడు అనిల్ రెడ్డి, మార్వాడి సుదర్శన్‌లు మాట్లాడుతూ.. భారత దేశ అస్తిత్వాన్ని దెబ్బ తీస్తున్న సంఘటన విషయం హేయమైన ఘటన, ప్రతి మానవవాది నిరసన వ్యక్తం చేయాలని అన్నారు. మాట్లాడిన వారందరూ ఏకగ్రీవంగా నిరసన తెలియజేయడానికి అంఘీకారం వ్యక్తం చేశారు. ఆగస్టు 5న శనివారం ఉదయం 10 గంటలకు కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా నిరసన తెలియజేయడానికి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కళ్యాణపు ఆగయ్య, శ్రీనివాస్ నాయక్ ఏఐఎస్ఎఫ్, తిమోతి జయరాజ్, మల్లేష్ ఐటిఎఫ్‌యు, బి.విజయ్, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గాలి అనిల కుమార్, ముత్యాల విజయ్‌కుమార్, ఎం.గిడియన్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులు ఆందోళన చెందవద్దు

- ఫ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం
- ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చూపుతాం
- పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్



**ముత్తారం, ప్రభాతవార్త :** భారీగా కురిసిన వర్షాలతో నష్టపోయిన వరద బాధితులు, రైతులు ఆందోళన చెందవద్దని, తాను అండగా ఉంటానని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ భరోసా ఇచ్చారు. మంగళవారం ఓడేడు, ముత్తారం, ఖమ్మంపల్లి గ్రామాల్లో వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నీట మునిగిన పంటలతోపాటు ఇసుక మేటలు వేసిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ముత్తారం మండలంలో 3800 ఎకరాల్లో ఇసుక మేలు వేశాయని, 725 ఎకరాల్లో వరి, 575 ఎకరాల్లో పత్తి పంట నీట మునిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంఛనాకు వచ్చారని ఆయన తెలిపారు. వరదలో భారీ ఎత్తు నష్టం జరిగిందని, ఈ నష్టాన్ని పూడ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని, ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఇసుక మేలు వేసిన పంట పొలాల్లో ఆయల్ ఫాం సాగు చేసుకునేందుకు ముందుకు వస్తే అవసరమైన సహాకారం అందిస్తామని అన్నారు. గతంలో కూడా భారీ వర్షాలతో పంట భూములు వరద ముంపునకు గురయ్యాయని, మళ్లీ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా శాశ్వత పరిష్కారం కోసం ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. ఫ్లడ్ బ్యాంక్ ఏర్పాటుతోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన చెప్పారు. అయితే భద్రాచలంలో వరద ముంపు నివారణకు ఫ్లడ్ బ్యాంక్‌ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, అదే తరహాలో ఇక్కడ కూడా ఫ్లడ్ బ్యాంక్ నిర్మాణానిక ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని ఆయన తెలిపారు. భూపాలపల్లి జిల్లాలోని మోరంచవాగు ఒప్పొంగడంతోనే ఇంత విపత్తు జరిగిందని, ఇలా పరిస్థితి పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని, రైతులు, ప్రజలు అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి సుధాటి రవీందర్ రావు, సర్పంచ్ సిరికొండ బక్కారావు, ఎంపిటిసి అల్లం తిరుపతి, మాజీ సర్పంచ్ చెలుకల అశోక్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లెపల్లి రమేష్, మాజీ సర్పంచ్ జక్కుల సదయ్య గౌడ్, బిఆర్ఎస్ నాయకుడు అల్లాడి పాపా రావు, దుబాసి శ్రీనివాస్, అల్లాడి యాదగిరి రావు తదితరులున్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ వేడుకలు




**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త: :** స్థానిక కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో మంగళవారం ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహత, స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకులు రాబర్ట్ బాడెన్ పావెల్ చిత్రపటానికి పూలమాలను సమర్పించి, స్కౌట్స్ జెండాని ఎగురవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనుకర్‌రావు, ప్రసూన, వియుఎం ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, హరిప్రియ, సిరత, స్కౌట్ మాస్టర్ గంగారపు మల్లేశం, పిఈటీలు గోలి సుధాకర్, రాజు, రాజబాపు, మల్లేశం, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## యువకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరిక



**పెగడపల్లి – ప్రభాతవార్త :** మండలంలోని నంచర్ల గ్రామానికి చెందిన 60 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ ఆమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై మంత్రి క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి మంత్రి కొప్పుల ఈశ్వర్ కండువా కప్పి యువకులను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆద్వజయిరి కమిటి మండల అధ్యక్షులు ఇరుగురాల ఆనందం, నంచర్ల సింగల్‌విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, పార్టీ ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, ఇనుగండ్ల మోహన్ రెడ్డి, సోల్లేటి సంతోష్, కుంటాల శ్రీనివాస్, లోకేష్ యాదవ్, రాజశేఖర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ పార్టీలోకి వెళ్లడం లేదు తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు

### మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆరెపల్లి మోహన్



**మానకొండూర్, ప్రభాతవార్త :** బీజేపీ పార్టీలోకి వెళ్లడం లేదని, బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగడం జరుగుతుందని నాపై వస్తున్న తప్పుడు ఆరోపణలను మానకొండూర్ నియోజకవర్గం ప్రజలు నమ్మవద్దని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆరెపల్లి మోహన్ పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై కొన్ని వాట్సప్ మాధ్యామాల ద్వారా సామాజిక మాధ్యామాల ద్వారా సర్వేల పేరిట చేస్తున్న తప్పుడు ప్రచారమని అలాంటి వాటిని ప్రజలు ఎవరు నమ్మవద్దని కోరారు. రాజకీయంలో ఓర్వలేక తప్పుడు ప్రచారానికి దిగారని ఆరోపించారు. మానకొండూర్ నియోజకవర్గంలోని ప్రజలు ఫోన్ చేస్తూ బీజేపీ మానకొండూర్ అభ్యర్థిగా చిత్రీకరించే విధంగా సర్వేలు చేస్తున్నారని ఇందులో ఏమాత్రం నిజం లేదన్నారు. తనపై తప్పుడు ప్రచారాన్ని చేస్తున్న వారిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ ప్రచారం చేస్తున్న వారిపై కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశిస్తే మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని లేదంటే బిఆర్ఎస్ లోనే కొనసాగడం జరుగుతుందని ఆరెపల్లి మోహన్ స్పష్టం చేశారు.

# కొట్టుకుపోయిన విలాసాగర్ చెక్ డ్యాంను సందర్శించిన కౌశిక్ రెడ్డి

## - పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం - ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



ఎడతెరిపి లేకుండా వరుసగా కురిసిన భారీ వర్షాలకు వరద ఉధృతికి తాకిడిని తట్టుకోలేక విలాసాగర్ గ్రామంలో నిర్మించిన చెక్ డ్యాం కొట్టుకుపోగా మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కొట్టుకుపోయిన చెక్ డ్యాం ప్రాంతాన్ని రాళ్ళనక, రప్పలనక కాలినడకన రెండు కిలోమీటర్లు నడిచి చెక్ డ్యాం కొట్టుకుపోయిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. కొట్టుకుపోయిన ఇసుక మేటలు పెట్టిన పంట పొలాలను పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... వరద తాకిడికి పంట పొలాలు నష్టపోయినా రైతులు ఆధైర్య పడవద్దని, ప్రభుత్వం పంట నష్టాన్ని అధికారులతో సర్వే నిర్వహించి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం నీటిని నిల్వ ఉంచాలనే ధృడ సంకల్పంతో విలాసాగర్ గ్రామంలోని మానేరు వాగుపై 2016వ సంవత్సరంలో పదికోట్ల రూపాయల వ్యయంతో చెక్ డ్యాం నిర్మించారని తెలిపారు. నీటి ప్రవాహానికి కొట్టుకుపోయినా చెక్ డ్యాం పరిస్థితిని సంబంధిత ఉన్నతాధికారులకు ఫోన్ లో వివరించారు. యుద్ధ ప్రాతిపదికన కొట్టుకుపోయినా చెక్ డ్యాం పునర్నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేసి నీటి కొరత ఏర్పడకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, గ్రామ సర్పంచ్ పింగిళి రమాదేవి, ఉప సర్పంచ్ సిరిసేటి అశోక్, కుమార్ గౌడ్, నాయకులు తోట లక్ష్మణ్, బాబురావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుంట తెగిన పట్టించుకొని ఇరిగేషన్ అధికారులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



పదిరోజులుగా కురిసిన భారీ వర్షాలకు ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని కొప్పురాని కుంటకు గండి పడి ఇసుక మేటలు పెట్టిన అధి కారులు పట్టించుకో వడం లేదని రైతులు ఆగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. చెరువులు,కుంటల మరమ్మతుల కోసం లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తున్నామని పాలకులు ఉపన్యాసాలు ఇవ్వడం తప్ప క్షేత్రస్థాయిలో ఎక్కడ ఆ పనులు జరగడం లేదన్నారు.కుంట తెగిందని ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇస్తే పరిశీలించి నిధుల కొరత ఉందని రైతులు మీరే పూచుకోవాలని ఉచిత సలహా ఇవ్వడంపై అధికారులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్టించుకోదని రైతులే గండిని పోసుకోవడంతో ఇప్పటికైనా అధికారులకు కనువిప్పు కలుగుతుందో లేదో వేచి చూడవలసిందే.

## ఘనంగా అంతర్జాతీయ ఆటో కార్మికుల దినోత్సవ వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



అంతర్జాతీయ ఆటో కార్మికుల దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని బస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లు కేక్ కట్ చేసి అంతర్జాతీయ ఆటో కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించి మి ఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు సుంకరి రమేష్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ ఎండి. సలీం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గని శ్రీనివాస్, ఎబివిపి నాయకులు అమ్మ వెంకటేష్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేద, బడుగు, బలహీన వర్గాల కొరకు అర్ధరాత్రి అయినా ఒక ఫోన్ చేస్తే చాలు స్పందించి సేవలు అందించేది ఒక్క ఆటో డ్రైవర్‌లే అని వారు అన్నారు. అర్ధరాత్రి అయినా అడ్డ మీద కావలి కాస్తు ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించి ప్రయాణికులను వారి గమ్యస్థానంలో దింపేది ఆటో డ్రైవర్లు అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు రమేష్, శ్రీను, అభి, నాగరాజు, కిష్టయ్య, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిని తొలగించిన మాజీ ఎంపిటిసి శంకర్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ హాస్టల్ ఆవరణ చుట్టూ గడ్డి, పిచ్చి మొక్కలు పెరగడంతో హాస్టల్ లో ఉండే వారికి పాములు, తేళ్ళు కనబడుతున్నాయని, పిల్లలు భయంతో ఉన్నారని తెలిసిన వెంటనే మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్ ఒక బ్లేడు బండి సహాయంతో పిచ్చి మొక్కలు, గడ్డిని తొలగించి శుభ్రం చేశారు. గత కాలంలో కూడా శంకర్ బ్లేడ్ బండితో క్లీన్ చేశారని, శంకర్ కు హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సత్యనారాయణ పూజలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఊషన్న పల్లి గ్రామంలోని శ్రీ అభయాం జనేయస్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవసా ్థనములు హింధూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం అధిక శ్రావణ మాసం పురస్కరించుకొని ఆలయంలో వేద పండితులు నిట్టూరి అంబరీష్‌శర్మ దంపతులచే సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. పూజా వేడుకల్లో సర్పంచ్ కొను కటి మల్లారెడ్డి,ఎంపీటీసీ కదురు మానస సతీష్



పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు నిట్టూరి అంబరీష్‌శర్మ మాట్లాడుతూ అధిక శ్రావణమాసంలో పూజలు చేస్తే ప్రజలంతా ఆయురారోగ్యాలతో ధన కనక వస్తు వాహనతో సుభిక్షంగా ఉంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదయ్య,చైర్మన్ మేడిద రామన్న,ఎంపిటిసి కదురు మానస సతీష్,ముసుకు మల్లారెడ్డి,మంద తిరుపతి,అనుముల రాజిరెడ్డి,ముస్కు రామన్న,మేడిద శ్రీనివాస్,రాజిరెడ్డి, నరసయ్య,సంపత్, శ్రీనివాస్‌రెడ్డి,సుధారాణి, విజయ,కవిత,సరోజన, సునీత, వనజ,పద్మ,పూలమ్మ,రమ,వనమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ సూపర్‌వైజర్ తీరుపై గ్రామస్థుల ఆగ్రహం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన హెల్త్ సూపర్‌వైజర్ సునంద తీరుపై మంగళవారం పోతారం గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రజలతో పాటు మహిళ పట్ల అగౌరవంగా ప్రవర్తిస్తుందని, మంగళవారం ఓ మహిళ పట్ల కూడా ఇదే తీరు వ్యవహరించిందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు సూపర్‌వైజర్ తీరుపట్ల గ్రామపంచాయతీ వద్ద గ్రామస్థులు ఆందోళన చేశారు. కాగా హెల్త్ సూపర్‌వైజర్ ఓ మహిళను అవమానించిన తీరు పట్ల గ్రామంలో చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా హెల్త్ సూపర్‌వైజర్ పై చర్యలు తీసుకొని వెంటనే బదిలీ చేయాలని గ్రామ సర్పంచ్ రాసమల్ల హరీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారికి ఫిర్యాదు చేసినట్లు సర్పంచ్ హరీష్ విలేకరులకు తెలిపారు. ఇదిలా ఉండగా, ఈ సంఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో పోతారంకు వెళ్ళిన పోలీసులు కూడా విచారణ చేస్తున్నారు.

## విద్యార్థులకు టై,బెల్ట్స్ పంపిణీ

వెల్గటూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ప్రెసిడెంట్ సాదుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం టై,బెల్ట్స్,ఐడి కార్డ్సు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నర్సింగం, ఎస్ఎంసి చైర్మన్ ఒరుగంటి రాజయ్య,పాఠశాల స్థల దాత గంద్ర రాధకిషన్ రావు, ఉపాధ్యాయులుఅర్పణ,నాగయ్య, త్రిభూవన్,రాజు,ఆనంద్,విద్యార్థులు,పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## తల్లి పాలే పిల్లలకు అమృత ఆహారం

మల్యాల, ప్రభాత వార్త:



పుట్టిన బిడ్డకు తల్లిపాలే అమృత ఆహారమని, చిన్నారులకు ముర్రు పాలు తాగించడం వల్ల అధిక పోషక విలువలు కలిగి సంపూర్ణ ఆరోగ్యం చెందుతారని మల్యాల ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజశ్రీ, పవిత్రలు అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మంగళవారం మల్యాల మండలంలో ఓబులాపూర్, తక్కలపల్లి, మల్యాల అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల విశిష్టతపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో చిన్నారులకు అన్నప్రాసనతో పాటు అక్షరాభ్యాసాలను కూడా జరిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల పంచాయతీ వార్డు సభ్యులు శనిగరపు తిరుపతి, అంగన్‌వాడీ టీచర్లు రజిత, మమత, బాబాయి విజయలక్ష్మి, సంతోషి, ఏఎన్ఎం శకుంతల తో పాటు అంగన్‌వాడీ ఆయాలు రేణుక, పుష్ప, లక్ష్మి పాల్గొన్నారు.

## గాడిదలకు వినతి పత్రం ఇచ్చిన పంచాయతీ కార్మికులు

మల్యాల, ప్రభాత వార్త:



తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధికంగా చేపట్టిన సమ్మెను ప్రభుత్వం పట్టించుకోకపో వడం పట్ల నిరసిస్తూ మ ల్యాల మండల పంచాయతీ కార్మికులు మంగళవారం వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఈ మేరకు కొండగట్టు వద్ద రెండు గాడిదలకు వారు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. పల్లెల పరిశుభ్రతకు ప్రధానమైన పారిశుధ్య కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోరేపు మల్లేశం విమర్శించారు. ఇప్పటికైనా తమ న్యాయమైన కోరికలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా జలంధర్

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న యువజన కాంగ్రెస్ కమిటి పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రం కు చెందిన బోడకుంటి జలంధర్‌ను నియమించారు. చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం సూచనలతో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల లక్ష్మణ చారి ఈ మేరకు జలంధర్ ని నియమించినట్లు తెలిపారు.

## గాలికుంటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఆవులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి రాకుండా ప్రభుత్వం ఉచితంగా టీకాలు పంపిణీ చేస్తుందని రైతులు సద్వి నియోగం చేసుకో వాలని ఎలిగేడు పశువైద్యాధికారి ఝాన్సీ అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం బూరహాన్‌మియాపేట గ్రామంలో 220 ఆవులు,గేదెలకు గాలికుంట వ్యాధి టీకాలు వేసినట్లు తెలిపారు.ఇదే గ్రామంలో 22 ఆవులకు,గేదెలకు నట్టల నివారణ మందులను పంపించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సమయాలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపింది సిఎం కెసిఆర్

**- ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనంతో కార్మికుల ముఖాల్లో ఆనందం**

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం విలీనం చేసి, ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపింది సిఎం కెసిఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ క్యాబినేట్‌లో తీర్మాణం చేసి సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు గోదావరిఖని బస్ డిపోలో సంబురాలు నిర్వహించారు. సిఎం కెసిఆర్ చిత్ర పటానికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఉద్యోగులు, కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో ఆర్టీసీ కార్మికులు బస్సులు నడపకుండా ఉద్యమంలో అలు పెరగని పోరాటం చేసి గొప్ప పాత్ర పోసించారని అన్నారు. కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు సాగంటి శంకర్, ఇంజపురి పులేందర్, సాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల క్రిష్ణవేణి భూమయ్య, కుమ్మరి శ్రీనివాస్, దాతు శ్రీనివాస్, జనగామ కవిత సరోజిని, కన్నూరి సతీష్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఎండి.రఫీ, ఆర్టీసీ డిఎం నాగభూషణం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నాయకులు, అధికారులు గీత కృష్ణ, అలీమోద్దిన్, శంకరయ్య తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 1లో 84శాతం బొగ్గు ఉత్పత్తి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1లో జులై మాసంలో 3,16,700 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంకు గాను 2,65,739 టన్నులతో 84శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని జిఎం చింతలశ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిందని, రానున్న రోజుల్లో ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తామని అన్నారు. ఆర్జీ 1 ఏరియాలో ఇప్పటి వరకు 1591 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్‌వాలిడేషన్ అవగా, 1380 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని, అదేవిధంగా 122 మందికి 25లక్షల చొప ్పన లంసమ్ అమౌంట్ తీసుకోవడం జరిగిందని, 13 మందికి ఎంఎంసి ద్వారా నెలకు 26వేల రూపాయల చొప్పన ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఆర్జీ 1 ఏరియాలో మొత్తం 1515 మందికి లబ్ధి చేకూరటం జరిగిందని చెప్పారు. సిపిఆర్ఎంఎస్ ద్వారా ఇప్పటి వరకు 5308 మందికి మెడికల్ కార్డులను, పదవీ విరమణ పొందిన కార్మికులకు అందించడం జరిగిందని, 4911 మంది తమ కార్డులను రెన్యూవల్ చేసుకున్నారని, 397 మంది ఇంకా రెన్యూవల్ చేయాల్సి ఉందని తెలిపారు. మెడికల్ కార్డు రెన్యూవల్ చేసుకోకపోతే ఎడల చచికిత్స అందటం ఆలస్యం అవుతుందని తెలిపారు. గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి నీటి ప్రవాహం వచ్చి గోదావరి నదిలో కలవటం వలన గోదావరి నీరు మురికిగా మారటంజరిగిందని, ఈ నీటిని ఫిల్టర్ చేసినప్పటికకీ రంగు మారి వస్తుందని, ఈ నీటి వలన ఎలాంటి హానీ ఉండదని, కాలనీలలో సరఫరా చేయు నీటిని కాచి, చల్లార్చి, వడకట్టి త్రాగాలని జిఎం తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా జిడికె 5 ఉపరితల గనిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలగకుండా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని, క్వారీలో వర్షపు నీటిని తరలించేందుకు హైకెపాసిటీ మోటార్లను ఏర్పాటుచేశామని జిఎం తెలిపారు. బొగ్గు రవాణా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, ఆర్జీ 1 ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించేందుకు కలిసికట్టుగా పని చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం రాంమోహన్, జిడికె ఓసిపి 5 పీవో చంద్రశేఖర్, ఏజంట్ బానోతు సైదులు, ఎజిఎం సివిల్ నవీన్, ఇతర అధికారులు మదన్ మోహన్, బాలసుబ్రహ్మణ్యం, ఆంజనేయ ప్రసాద్, నరేన్ చక్రవర్తి, ప్రభాకర్, శ్రీనివాస్, బంగారు సారంగపాణి, వీరారెడ్డి, శ్రీహర్ష తదితరులున్నారు.



# ఈఎస్ఐసి ఆసుపత్రి నిర్మించాలని ముఖ్యమంత్రి లేఖ

**- ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలో వెంటనే ఈఎస్ఐసి ఆసుపత్రి నిర్మించాలని సిఎం కెసిఆర్‌కు లేఖ రాసినట్లు కాంగ్రెస్ రామగుండం నియోజక వర్గ నాయకులు, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల జనక్ ప్రసాద్ తెలిపారు. ఉద్యోగుల స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ నిర్దేశించి నిబంధనల ప్రకారం 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రికి 25 కిలోమీటర్ల పరివాహ ప్రాంతంలో 50వేల మంది ఇన్సూరెన్స్ పర్సన్ జనాభా అవసరమని, ఈ ప్రమాణాల ప్రకారం, రామగుండానికి వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రి కేటాయిం చబడిందని తెలిపారు. విష యంలో ఆసుపత్రి నిర్మాణానికి రామగుండం మండలం రామ గుండం గ్రామ శివారు వద్ద ఉన్న 5 ఎకరాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని, సాధ్యా సాధ్యాల కోసం ప్రతిపాదిత భూమిని పరిశీలిం చడానికి సైట్ ఎంపి కమిటీ కూడా ఏర్పాటు చేయబ డిందని తెలిపారు. స్థల ఎంపిక కమిటీ ఇటీవల కనుగొన్న దాని ప్రకారం, ఈ ప్లాట్‌ను గతంలో రామగుండం కార్పొరేషన్ డంపింగ్ యార్డ్‌గా ఉపయోగించుకుందని, అసంపూర్తిగా వ్యర్థాల ప్రాసెసింగ్ యూనిట్ ఇప్పటికీ ఉందని వెలుగులోకి వచ్చిందని, అదనంగా, ప్రతిపాదిత భూమికి సమీపంలో రెండు శ్మశాన వాటికలు ఉన్నాయని, తనిఖీ తేదీ నాటికి, సైట్‌కు నేరుగా ప్రవేశం లేదని, దాన్ని చేరుకోడానికి మున్సిపల్ పార్కు గుండా నడవాలని కమిటీ పేర్కొందని, ఈ సవాళ్లను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన చర్యలు తొందరగా ఈఎస్ఐసి ఆసుపత్రి నిర్మాణ పనులు మొదలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ఎమ్మెల్యేలు శ్రీధర్‌బాబు, భట్టి విక్రమార్కతో చర్చకు తేవాలని కాంగ్రెస్ పార్టీ తరుపున కోరిన విషయాన్ని తెలిపినట్లు పేర్కొన్నారు.



# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

చందుర్తి, ప్రభాతవార్త.

గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం సనుగుల గ్రామంలో నష్టపోయిన పంటలను జడ్పిటిసి నాగం కుమార్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర చెరువు, పటేల్ చెరువులను అనుసంధానం చేయడం వల్లనే వరద తీవ్ర ఎక్కువై వరి పంట పొలాలు కొట్టుకుపోయాయని, దాదాపుగా ఈ రెండు గ్రామాలలో 50 ఎకరాల వరి పంట నష్టం జరిగిందని, దీంతో రైతులు బాధ పడుతున్నారని, ఈ ప్రాంత ప్రజలకు ఎన్ని కష్టాలు వచ్చిన ఇక్కడి పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. సోమవారం జరిగిన క్యాబినేట్ సమావేశంలో కూడా బాధిత రైతులను ఆదుకోవడానికి ఏం చర్యలు తీసుకోవాలో... ఎకరాకి ఎంత నష్టపరిహారం ఇవ్వాలన్న దానిపై కడూఅ ప్రభుత్వ పెద్దలు మాట్లాడకపోవడం బాధాకరమని అన్నారు.. ఇక్కడి ఎమ్మెల్యేగా చెప్పుకుంటున్న వారు ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజల మధ్య ఉండి వారి బాధ్యతలు తీర్చకుండా తక్షణ సహాయ చర్యలు చేపట్టకుండా ముఖం చాటేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన అధికారులతో పరిశీలన చేసి, ఇళ్లు కొల్పోయిన వారికి, అలాగే రహదారులను పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామ స్వామి, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, గొట్టే ప్రభాకర్, పులి సత్యం, అమరేందర్ రెడ్డి, అంజయ్య గౌడ్, ఏగోళం శ్రీనివాస్ గౌడ్, బొజ్జ మల్లేశం, ఇందూరి మధు, ధర్మపురి శ్రీనివాస్, జవ్వాజి నాగరాజు, దూది శ్రీనివాస్, అజ్మీర గణేష్, సుదర్శన్, బొడిగే అనిల్, గుంటుక అనిల్, రాజు, కిష్ట స్వామి, గోపాల్, మోహన్, బీరయ్య, బొల్లిపల్లి నాగయ్య, చిరంజీవి, సతీష్, ఏగోలపు శేఖర్, సాయి, రామచంద్రం, మల్లయ్య, షరీఫ్, శంకర్, రాజయ్య, తిరుపతి, కొమురయ్య తదితరులున్నారు.






# కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల దీక్షలు

చందుర్తి, ప్రభాతవార్త.



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ దీక్షలు మంగళవారంతో 27వ రోజుకు చేరాయి. కార్మికులకు బహుజన సమాజ్ పార్టీ నాయకులు కోరుట్ల రమేష్, కట్కూరి శంకర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నెలకు 19వేల రూపాయల వేతనం ఇవ్వాలని, మృతి చెందిన కార్మికులకు పది లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, అర్హత కలిగిన కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని అన్నారు. ఈ సందర్భంగా కార్మికులు వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ మజీద్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు మహేందర్, ముదిగంపల్లి బాబు, పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మామిడి నరేష్, నాయకులు మల్యాల నర్సయ్య, గంధం ప్రదీప్, పోతు రాజేశం, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# భాజాపా అభ్యర్థిగా పోటీ చేసి గెలుస్తా

**- సోమారపు సత్యనారాయణ డిక్లరేషన్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా రామగుండం నియోజక వర్గం నుంచి పోటీ చేసి గెలుపొందుతానని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తనకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలలో చేరే అవసరం లేదని, తాను బిజెపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధిస్తానని ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రజలకు తనపై నమ్మకం ఉందని, వారి నమ్మకానికి కట్టుబడి ఉంటానని తేల్చి చెప్పారు.

# రామగుండం నియోజక వర్గ ప్రజలను చల్లంగా చూడాలి

**- పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ ప్రజలను చల్లంగా చూడాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వేడుకున్నారు. సోమవారం రాత్రి వరంగల్ కాజీపేట పట్టణంలోని ప్రఖ్యాత ఖుష్రు పాషా సాహెబ్ హజరత్ మాషుక్ రబ్బానీ దర్గాను సందర్శించి, పూల చాదర్ సమర్పించారు. రామగుండం ప్రజలు సుబిక్షంగా, సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. మక్కాన్‌సింగ్ హజ్రత్ మాషుక్ రబ్బానీ దర్గా వంశస్తులు బడే సాహెబ్ బాబా చోటే సాహెబ్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ**

చొప్పదండి ప్రభాతవార్త: పట్టణ ప్రజలకు పలు వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం డ్రైడే నిర్వహించి వారు మాట్లాడారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, లాంటి విషజ్వరాలు ప్రభలే అవకాశం ఉందని వారంలో మంగళవారం, శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. మున్సిపల్ నిబంధనలను తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాదూరి శ్రీనివాస్, బిజిలి అనిత, కొత్తూరి మహేష్, మేనేజర్ డి. ప్రశాంతకుమార్, ఇంచార్జీ శానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ. అంజయ్య, వార్డ ఆఫీసర్లు కె. లక్ష్మయ్య, ఎం. సుధాకర్, ఎన్. మహేష్,



ధరమ్‌సింగ్, పలువురు బిల్ కలెక్టర్లు, మెప్మా ఆర్పీలు, ఆశా కార్యకర్తలు, నాయకులు మహేశుని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కేజీవిల్స్ తో రోడ్లపై నడుపుతే కఠిన చర్యలు

**- గంగాధర ఎస్సై పుల్లా అభిలాష్**



గంగాధర ప్రభాతవార్త: ట్రాక్టర్ కేజ్ వీల్స్‌తో రోడ్లపై నడుపుతూ ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్స్ కేసులు తప్పవని సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుల్లా అభిలాష్ అన్నారు. ఈ మేరకు గంగాధర మండలంలో కొంతమంది ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్స్ వర్షాలు వారి నాట్ల నేపథ్యంలో వారి ట్రాక్టర్‌కి కేజీవిల్స్ అమర్చి దున్ని తదానంతరం రోడ్లపై వెళ్లేటపుడు కెజీవీల్స్ తీసివేయకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఇష్టానుసారం రోడ్లపై నడుపుతూ కోట్ల రూపాయలతో ప్రజల రవాణ సౌకర్యార్థం నిర్మించిన రోడ్లను ధ్వంసం చేస్తూ ప్రజాధనం వృధా చేస్తూ ప్రజా రవాణాకి ఆటంకం పరుస్తున్నారని అన్నారు. ఇలా ఎవరైనా ట్రాక్టర్స్ యజమానులు, డ్రైవర్స్ కేజ్ విల్స్‌తో కూడిన వారి ట్రాక్టర్‌ను రోడ్డుపై నడిపించిన అట్టి ట్రాక్టర్స్ యజమానులు, డ్రైవర్స్‌పై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## జీపి కార్మికుల సమ్మెకు ఎస్ఎఫ్ఐ నాయకుల మద్దతు



వీణవంక, ప్రభాత వార్త: గత 25 రోజులకు పైగా జీపి కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తుందని, వెంటనే ప్రభుత్వం జీపి కార్మికుల సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జీపీ కార్మికుల దీక్షా శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారి దీక్షకు మద్దతు ప్రకటించి మాట్లాడుతూ... జీపి కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని విమర్శించారు. జీపి కార్మికులకు పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేకుంటే జీపి కార్మికులతో కలిసి ఉద్యమిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, సిఐటియు నాయకులు, జీపి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్యంపై ప్రత్యేక సమావేశం

గంగాధర ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పారిశుద్యపై మండల అభివృద్ధి అధికారి మల్హోత్ర మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో వర్షాల నేపథ్యంలో కార్మికులు పని చేయడానికి రాకపోతే అదనపు కూలిలను ఏర్పాటు చేసుకునే విధంగా గ్రామాలలో సెక్రటరీలను ఆదేశించినట్లు తెలిపారు. పారిశుద పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అన్నారు. గ్రామాలలో వీధులను పర్యవేక్షించి కావల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పంచాయితీ సెక్రటరీలు బాద్యతలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితి అధికారి జనార్దన్‌రావు, మండల సర్పంచ్‌ల ఫోరం అద్యక్షులు మడ్లపల్లి గంగాధర్, గ్రామ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణపల్లి ఉప సర్పంచ్ కు ఎమ్మెల్సీ పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:



మండలంలోని బ్రాహ్మణపల్లి ఉప సర్పంచ్ శరత్ రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా మంగళవారం ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం శరత్ రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీణవంక, జమ్మికుంట జడ్పిటిసిలు మాడ వనమాల సాధవ రెడ్డి, శ్రీరాం శ్యాం, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, బిఆర్ఎస్ నాయకులు అడిగొప్పుల సత్యనారాయణ, గాజుల రాజయ్య, శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్**

ఓదెల, ప్రభాత వార్త: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఓదెల మండలంలోని ప్రెస్‌క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రానున్న అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు బిల్లు ప్రవేశపెట్టాలని, ప్రత్యేక తెలంగాణ కోసం రాత్రనక పగలనక ఉద్యమకారులు అనేక త్యాగాలు చేశారని, వారికి కనీస గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం వచ్చి తొమ్మిది సంవత్సరాలు అయిన తమను సిఎం కేసీఆర్ పట్టించుకోవడం లేదని, రాష్ట్రంలో ఉద్యమకారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కనీసం ఇప్పుడైనా కేసీఆర్ ఉద్యమకారుల గురించి ఆలోచించాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని, కేసీఆర్ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తే రానున్న ఎన్నికల్లో కేసీఆర్ కు తమ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కేసీఆర్ ఉద్యమకారుల కోసం ఒక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తే ఏమవుతుందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈనెల 20న



జరిగే ఆత్మగౌరవ సదస్సుకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కాంతాల సమ్మిరెడ్డి, సాతూరి రాజేశం, మల్లయ్య, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## హనుమాన్ గుడికి మైక్‌సెట్ విరాళంగా ఇచ్చిన కౌన్సిలర్



చొప్పదండి ప్రభాతవార్త: పట్టణంలోని 8వ వార్డు పరిధిలోగల హనుమాన్ దేవాలయానికి వార్డు కౌన్సిలర్ రాజన్నల ప్రణీత రాజు మైక్ సెట్‌ను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అద్యక్షులు గుంటి ఎల్లయ్య, ఉపాధ్యక్షులు గుంటి రాజమల్లు, ప్రధాన కార్యదర్శి పెద్ది బక్కయ్య, పెద్ది శంకర్, యువజన సంఘం అద్యక్షులు జిట్ట కుమార్, ఉపాధ్యక్షులు నిట్టు మునిష్, కెవైసిఎస్ మండల అద్యక్షులు బైర కనుకయ్య, ప్రధాన కార్యదర్శి నిట్టు శ్రీనివాస్, బొడిగె వెంకన్న, మెడిచెలిమి చంద్రయ్య, భూసరపు రవీందర్, శ్రీమాన్, గుంటి సంపత్, అనిల్, సతీష్, ప్రదీప్, పలువురు భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయంలో మొక్కలు నాటిన సేవాదళ్ సభ్యులు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు మొక్కలు నాటారు. ఈ మేరకు పౌర్ణమి సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలు వేద పండితులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవ్యకుమార్‌లు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి భక్తులను అమ్మవారి కృపకు పాత్రులను చేశారు. అనంతరం భక్తులు ఆలయం ప్రాంగణంలో సుమారు 150 పూల మొక్కలను నాటారు. అనంతరం న్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చొప్పదండి పట్టణానికి చెందిన తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ ప్రతి పౌర్ణమికి ఒక రైస్ బ్యాగును సంవత్సర కాలం పాటు అందిస్తానని ఆలయ నిర్వాహకులకు తెలిపారు.

## ప్రజాస్వామ్యంలో ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరి

**- సిద్దార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి**



చొప్పదండి ప్రభాతవార్త: ప్రజాస్వామ్యదేశంలో విద్యార్థులకు ఎన్నికల నిర్వహణపై పూర్తి స్థాయిలో అవగాహన తప్పనిసరిగా కలిగి ఉండాలని సిద్దార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని సిద్దార్థ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఎన్నికలలో ఆయన పాల్గొని మాట్లాడారు. సక్రమమైన పరిపాలన బాధ్యతయుతమైన నిర్వహణ విధి విధానాలను, గ్రామ స్వపరిపాలన దేశాధినేతను ఎన్నుకునేవరకు ఎన్నికలు క్రియాశీలకంగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థి దశలోనే రాజకీయాలు విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో వారికి ఓటు ప్రాధాన్యత తెలుస్తుందని అన్నారు. చాలామందికి ఓటు వేసే విధానంపై అవగాహన ఉండదని అన్నారు. పాఠశాలల్లో ఎన్నికలు ఓటింగును నిర్వహిస్తే విద్యార్థి దశలోనే అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న విద్యార్థులు వినియోగించుకున్నారు. సిద్దార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డికూడా తన ఓటును వినియోగించుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, కో ఆర్డినేటర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేములవాడ నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయాలి

- అసెంబ్లీ పరిధిలో బిజెపికి అనుకూల వాతావరణం ఉంది
- పోలింగ్ బూత్ పటిష్టతపై సంస్థాగత, క్షేత్ర స్థాయి అంశాలపై దృష్టిసారించండి..



వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ నియోజకవర్గంలో బిజెపికి అనుకూల వాతావరణం ఉందని, నియోజకవర్గ ప్రజలు బిజెపి నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, నియోజకవర్గ పరిధిలోని నాయకులు కార్యకర్తలు సమిష్టి కృషిచేసి వేములవాడ నియోజకవర్గంపై కాషాయ జెండా ఎగురవేయడానికి కృషిచేయాలని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. మంగళవారం వేములవాడ నియోజకవర్గ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్, కోకన్వీనర్లు, ఇంచార్జిలు, మండల అధ్యక్షులు, పార్టీ బాధ్యులందరూ తగిన కార్యాచరణతో ముందుకు సాగాలని, అసెంబ్లీ పరిధిలో బిజెపిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలని, పోలింగ్ బూత్ పటిష్టతపై, సంస్థాగత క్షేత్రస్థాయి అంశాలపై దృష్టిసారించాలన్నారు. ముఖ్యంగా అసెంబ్లీ పరిధిలో బిజెపిని మరింత పటిష్టం చేయడానికి రాష్ట్ర నాయకత్వం తగిన కార్యక్రమాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆయా కార్యక్రమాలను అసెంబ్లీ పరిధిలో విజయవంతంగా పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోవడానికి అసెంబ్లీ పరిధిలోని బిజెపి శ్రేణులు సిద్ధం చేయాలన్నారు. అలాగే పార్టీ అభిమానులు, సానుభూతిపరులను అభిప్రాయాలు సలహాలు స్వీక రించి ముందుకు సాగాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను గుర్తించి వారందరిని బిజెపి మోడీ ప్రభుత్వానికి అండగా నిలిచేలా చేయాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి తెలియజేయాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే వైఫల్యాలతో పాటు వేములవాడ నియోజకవర్గ వెనుకబాటుకు బిఆర్ఎస్ ప్రభుత్వమే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ క్యాతం దశరథరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, గోపు బాల్‌రాజ్, సంద్యాడపు వెంకటేష్, రేగుల సంతోష్‌బాబు, జక్కుల తిరుపతి, ముంజ శ్రీను, వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ మహాధర్నా



వేములవాడటౌన్, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో జరిగే మహాధర్నా పోస్టర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో అమరవీరుల స్థూపం వద్ద ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మంగళవారం ఆవిష్కరించారు. అఖిల భారత కార్మిక సంఘాల పిలుపుతో హైదరాబాద్ సహా అన్ని జిల్లాల్లో మహాధర్నా ఉంటుందని తెలిపారు. ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరాజు, శ్రీను, పోచమల్లు, మల్లేశం, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంలో టిఎస్ ఆర్టీసీ విలీనం

- ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్న కార్మికులు



సిరిసిల్ల, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని సోమవారం జరిగిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాజా నిర్ణయంతో 43, 373 మంది ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు. దీంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న కార్మికులకు సిరిసిల్ల డిపో 270, వేములవాడ డిపోలో 280 ఉన్న సుమారు కార్మికులకు ప్రయోజనగం కలగనుంది. ఇకనుంచి వారంతా ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు. ఇందుకు సంబంధించి వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టనున్నారు. కేసీఆర్ సర్కారు నిర్ణయంపై కార్మికుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. పలుచోట్ల సీఎం కేసీఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్మిక వర్గమంతా ఆనందించేలా తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం విధివిధానాల రూప కల్పనకు సబ్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి కేటీఆర్ స్వయంగా మీడియాకు వెల్లడించారు. కరోనా సమయంలో ఆర్టీసీ తీవ్ర నష్టాలను ఎదుర్కొంది. దీంతో సీఎం కేసీఆర్ స్వయంగా రంగంలోకి దిగి నష్టాల్లో ఉన్న ఆర్టీసీని కష్టకాలంలో కొండంత అండగా నిలిచి ఆర్టీసీ లాభాల బాటలోకి పట్టించేదుకు కృషిచేశారు. ఇందులో భాగంగానే ఆర్టీసీ కార్గో వంటి సేవలను తీసుకు వచ్చారు. తద్వారా ఆర్టీసీ నష్టాల నుండి లాభాలవైపు నడిపించారు. వీరంతా కార్పోరేషన్ పరిధి నుంచి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వంలో భాగం కాబోతున్నారు. ఉద్యోగ భద్రతను వీరు దక్కించుకోబోతున్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆర్టీసీ కార్మికులు సంబరాలు చేసుకుంటున్నారు. ప్రభుత్వంలో ఇతర శాఖల మాదిరిగా పిఆర్సీ అమలవుతుంది. ఉద్యోగ భద్రత ఏర్పడి రిటైర్మెంట్ తర్వాత పెన్షన్, ఇతరత్రా బెనిఫిట్స్ వస్తాయని కార్మికులు ఆనందంలో ఉన్నారు.

## కుర్ర సత్యనారాయణకు ఎమ్మెల్సీ పదవి పట్ల హర్షం



వేములవాడటౌన్, ప్రభాతవార్త : అట్టడుగు వర్గానికి చెందిన కుర్ర సత్యనారాయణకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడ పట్టణంలోని తెలంగాణచౌక్ వద్ద సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు ఎరుకల కులస్తులు మంగళవారం పాలాభిషేకం చేశారు. గురువును మించిన శిష్యుడిగా, ఏకలవ్యుడి వారసులుగా అనాటి చరిత్ర అన్నారు. చట్ట సభల్లో తమ వాణిని వినిపించేందుకు, తమ సమస్యలను విన్నవించేందుకు గాను కుర్ర సత్యనారాయణ ఎమ్మెల్సీగా నియమించడాన్ని హర్షిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్‌కు ఏరుకల కులస్తులు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మానుపాటి తిరుపతి, కుతడి బాలయ్య, సుల్తాన్ తిరుపతి, సుల్తాన్ బాలయ్య, కోనేరు దుర్గయ్య, సార్ల సంజీవ్, పల్లకొండ అమర్, మానుపాటి రవి, సుల్తాన్ లక్ష్మణ్, అనుముల నాగరాజు, సుల్తాన్ వెంకటేష్, సార్ల రాజు, సార్ల సాయిలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక వడ్డీ పేరుతో పేద ప్రజలను పీడిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

- సిరిసిల్ల రూరల్ సిఐ సదన్‌కుమార్



తంగళపల్లి, ప్రభాతవార్త : జిల్లాలో అధిక వడ్డీ పేరుతో గ్రామాలలో పేద ప్రజల వద్ద ఉన్న విలువైన పత్రాలు మరియు ఆస్తులను కుదువ పెట్టుకొని ప్రజలను పీడిస్తున్నారని తరచుగా వస్తున్న ఫిర్యాదుల మేరకే అక్రమ వడ్డీలు నిర్వహించే నిందితులపై చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా సోమవారం రోజున జరిగిన పోలీసు తనిఖీల్లో నమ్మదగిన సమాచారం మేరకు అంజయ్య ఇంట్లో సోదా చేయగా 60 లక్షల అప్పు తీసుకున్న పత్రాలను స్వాధీనం చేసుకొని విచారించగా దాదాపు 30 మంది పేద ప్రజలు అధిక వడ్డీ బాధితులుగా రుజువైందన్నారు. అదేవిధంగా సారంపల్లికి చెందిన మునిగల అంజయ్య అనే వ్యక్తి అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తూ అమాయకపు ప్రజలను మోసం చేస్తూ డబ్బులు తీసుకున్న వారి దగ్గర నుండి వాహనాలను కుదువపెట్టుకొని డబ్బులను అధిక వడ్డీలకు ఇస్తున్నాడనే సమాచారం మేరకు అంజయ్య ఇంటివద్ద తనిఖీ చేసి ట్రాక్టర , టివిఎస్ ఎక్స్ ఎల్ వాహనాలను స్వాధీనం చేసుకొని పిఎస్‌కు తీసుకువచ్చి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## జడ్పి నిధులతో బోర్ వెల్‌కు భూమిపూజ

- కేసీఆర్ సారథ్యంలో పల్లెలు సస్యశ్యామలం

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని నరసింహపల్లె గ్రామంలో జడ్పి నిధులతో మంజూరైన బోరు మోటార్ భూమిపూజ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి భర్త రామలింగారెడ్డి మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ నాయకత్వంలో పనిచేస్తూ మండలాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో పల్లెలు సస్యశ్యామలం అవుతు న్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆనందరావు, అవినాష్‌రెడ్డి, ఎంపిటిసి బైరినేని రాము, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, ప్యాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ విజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మంద కనకయ్య, మాజీ సర్పంచ్ మంద నర సయ్య, నాయకులు రాజేశ్వరరావు, తిరుపతిరెడ్డి, దేవేందర్, జనార్ధన రెడ్డి, సంజీవ్, అనిల్, చక్రపాణి, మల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నేతలకు పరామర్శ



తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని పాపయ్యపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత నక్క కొమురయ్య ప్రమాదవశాత్తూ కరెంటు షాక్‌కు గురికాగా రోడ్డు ప్రమాదానికి గురైన మైనార్టీ నాయకులు షేక్ అబూబాకర్‌ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాని రామలింగారెడ్డి, సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, సర్పంచులు కొయ్యడ రమేష్, ఆత్మకూరి రంగయ్య, ఎంపిటిసి గుగ్గిల్ల లావణ్య ఆంజనేయులు పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. వారివెంట చిలివేరి సంజీవ్, సిరిసిల్ల పర్శరాములు, నక్క ప్రేమ్ కుమార్, ఆత్మకూరు శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# వరదల సమయంలో నాగెపల్లి గ్రామస్థులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే

## వరదల్లో బురద రాజకీయాలు మానుకోవాలి...

### మండల కాంగ్రెస్ నాయకులు

మంథని - ప్రభాతవార్త:

వరదలు వచ్చిన సమయంలో ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి వారికి ధైర్యం చెప్పాల్సిన ప్రజాప్రతినిధులు మంథని మండలంలో బురద రాజకీయాలు చేస్తూ బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును విమర్శించటం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు సెగ్గెం రాజేశ్, ఎరుకల ప్రవీణ్, కొండ మహేందర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవలి వర్షాలు వరదలు వచ్చిన సమయంలో తమకు సమాచారం వచ్చిన వెంటనే ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మండల అధికారులు తాము నాగెపల్లి గ్రామానికి వెళ్లి వరదల్లో చిక్కుకున్నవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని వారు తెలిపారు. తెల్లవారి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నాగెపల్లి గ్రామానికి వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడి ముంపు ప్రభావం గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో అడవిసోమన్‌పల్లి గ్రామానికి వరదలు వచ్చిన సమయంలో దివంగత స్పీకర్ శ్రీపాదరావు ఆ గ్రామాన్ని అక్కడి నుండి సురక్షిత ప్రాంతానికి తరలించి వారికి అండగా ఉన్నాడని అదేవిధంగా నాగెపల్లి గ్రామాన్ని కూడ సురక్షిత ప్రాంతానికి తరలించే విధంగా చూడాలని కోరారని వారు తెలిపారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన




తరువాత సురక్షిత ప్రాంతంలో ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని తెలిపాడని వారు అన్నారు. దీనిని జడ్పీ చైర్మన్ పుట్ట మధు తమ నాయకున్ని నిలదీశారని తప్పుడు ప్రచారం చేస్తున్నాడన్నారు. మంథని మండలంలో గత సంవత్సరం వచ్చిన వరదల్లో నష్టపోయిన వారికి ప్రభుత్వం ఎందుకు పరిహారం ఇవ్వలేదో బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు. వరదల్లో ప్రజలు తీవ్రంగా నష్టపోయి ఇబ్బందులు పడుతుంటే జడ్పీ చైర్మన్ పుట్ట మధు బురద రాజకీయాలు చేయటం సిగ్గుచేటన్నారు. మంథనిలో జెఎన్‌టియు కళాశాలతో ఉపయోగం లేదని జడ్పీ చైర్మన్ అనటం అవివేకమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, ఆజీంఖాన్, రావికంటి సతీష్, పేరవేన లింగయ్యయాదవ్, మంథని రాకేశ్, బూడిద శంకర్, నాగుల రాజయ్య, మాచిడి రమేశ్, దొరగొల్ల శ్రీనివాస్, ఆగే రమేశ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు వరదలతో ఆగమైపోయిన అన్నదాత.

## - వరదపాలైన వెయ్యి విద్యుత్ స్థంబాలు 300 ట్రాన్స్‌ఫార్మర్లు

మంథని - ప్రభాతవార్త

భారీ వర్షాలు వరదల మూలంగా మంథని మండలంలోని అన్నదాత రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. దుక్కిదున్ని భూమిని చదునుచేసి నారుమళ్ల పెట్టుకుని వరినాట్లు పెట్టుకున్న తరువాత ఆకాల వర్షాలతో పాటు గోదావరి, మానేరు నదులు ఉప్పొంగి ప్రవహించటంతో తీరం వెంబడి ఉన్న గ్రామాల్లోని వ్యవసాయభూములు పూర్తిగా వరదనీటిలో మునిగిపోవటంతో పాటు నదులు ఉధృతంగా ప్రవహించటంతో దాదాపు 1000 విద్యుత్ స్థంబాలు కొట్టుకపోగా 300లకు పైగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు నేలకొరిగాయి.దీనితో మానేరు నదీతీరరం వెంబడి ఉన్న ముత్తారం మండలం ఓడేడ్, అడవిశ్రీరాంపూర్, మంథని మండలంలోని గోపాల్‌పూర్,పెద్దఓదాల, చిన్న ఓదాల, సోమన్‌పల్లి, నాగెపల్లి గ్రామాలతో పాటు గోదావరినదీ తీరం వెంబడి ఉన్న పోతారం, విలోచవరం, సిరిపురం, మంథని, ఖానాపూర్, ఖాన్‌సాయిపేట గ్రామాల్లోని తీరం వెంబడి ఉన్న వ్యవసాయభూముల్లోని పంట నాశనం కావటంతో పాటు విద్యుత్ వైర్లు నేలకొరిగాయి దీనితో ఈ గ్రామాలకు వ్యవసాయానకి విద్యుత్ సరఫరాను విద్యుత్ అధికారులు నిలిపివేశారు. ఒక పక్క వరినాటు వేసి వేసిన పొలాల్లో ఇసుకమేటలు వేయటంతో పాటు మరికొన్ని చోట్లలో బురద మయం అయ్యాయి. ఖరీఫ్ పంట పండించే స్థితిలో లేమని పొలాల్లో పేరుక పోయిన ఇసుక మేటలను తొలగించటం తమవల్ల కాదని దీనితో ప్రస్తుతం ఒక్కొక్క ఎకరానికి రూ.30వేలకు పైగా రైతులు ఖర్చుచేశారు. ఇదిలా ఉండగా వ్యవసాయానికి ప్రస్తుతం తీరం వెంబడి ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా ఇవ్వటం ప్రస్తుతం సాధ్యం కాదని విద్యుత్ అధికారులు తెలుపటంతో వరదలకు నష్టపోయి పంట పోగా మిగిలిన పంటలను కాపాడుకుందామంటే విద్యుత్ సరఫరా లేకపోవటంతో రైతులు సాగుకు నీరు వచ్చే పరిస్థితి లేదు. ఇదిలా ఉండగా గోదావరినది, మానేరు నది తీరం వెంబడి వ్యవసాయ చేసుకునే రైతులు వారి విద్యుత్ మోటర్లు, పైపులైన్లు వరదలకు కొట్టుకపోవటంతో వారు ఏం చేయాలో తెలియని స్థితిలో ఉన్నారు. వరదలకు పంటపొలాల్లో ఇసుకమేటలు, బురద వచ్చిచేరటంతో పంటలు కోల్పోవటంతో పాటు వ్యవసాయానికి ఉపయోగించే విద్యుత్ మోటర్లు, పైపులైన్లు వరదలకు కొట్టుకపోవటంతో తాము రెండు రకాలుగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆకాల వర్షాలు వరదలతో తీవ్రంగా నష్టపోయిన తమకు ప్రభుత్వం అండగా ఉండి ఆదుకోవాలని పంటలు పండించుకునే పరిస్థితిలో తాము ఖరీఫ్ సీజన్‌లో లేమని ఖరీఫ్ సీజన్‌లో తాము పెట్టుబడి పెట్టిన డబ్బులతో పాటు పంట నష్టపరిహారం చెల్లించాలని నష్టపోయిన ప్రాంతాల రైతులకు ప్రభుత్వం రుణ మాఫీ చేయాలని రైతులు వేడుకుంటున్నారు. కాగా ప్రభుత్వం వరదలతో నష్టపోయిన రైతాంగాన్ని ఏవిధంగా ఆదుకుంటుందో





# అడిషనల్ కలెక్టర్‌తో సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) జివి శ్యాం ప్రసాద్ లాల్‌తో సింగరేణి ఆర్జీ 2 ఏరియా భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తదితర విషయాలపై ప్రత్యేక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ పెద్దపల్లి ఎం.శ్రీనివాస్, ఆర్డీఓ మంథని వి.హనుమ, ఆర్జీ 2 ఏరియా జిఎం ఎ.మనోహర్, ఆర్జీ 1, 2 ఏరియాల జిఎంలు కూడా పాల్గొన్నారు. ఓసిపి 3 ప్రాజెక్ట్ విస్తరణలో భాగంగా పెద్దంపేట గ్రామానికి చెందిన భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ తదితర విషయాలపై ఆర్జీ 1 జిఎం ఎ.మనోహర్ పూర్తి వివరాలను తెలిపారు. సింగరేణికి సంబంధించి భూసేకరణ విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. వారి వెంట సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, డిప్యూటీ మేనేజర్ సురేష్ బాబు, ఆర్జీ 1, 3 ఏరియాల ఎస్టేట్స్ అధికారులున్నారు.

# మృతుల కుటుంబాలకు జడ్పీ చైర్మన్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన అక్కల రజిత, బూడిది రాజమల్లు, మంతని దుర్గమ్మ వివిధ కారణాలతో మృతి చెందగా, వారి కుటుంబాలను పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మంగళవారం పరామర్శించారు. మృతి గల కారణాలను అడిగి తెలుసుకొని, కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ఎంపిపి సుదాటి రవీందర్ రావు, ఎంపిటిసి అల్లం తిరుపతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లంపల్లి రమేష్ తదితరులున్నారు.



# మంథని వార్త

# ఆర్టీసీ కార్మికుల కార్మికుల చిరకాల స్వప్నం నేరవేర్చిన ముఖ్యమంత్రి

మంథని - ప్రభాతవార్త



ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయాలనే కార్మికుల చిరకాల కోరికను ముఖ్యమంత్రి కెసిఆర్ నేరవేర్చటంతో కార్మికులు ప్రభుత్వానికి రుణపడి ఉంటారని ఆర్టీసీ కార్మికులు పేర్కొన్నారు. మంగళవారం మంథని ఆర్టీసీ డిపోలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎన్నో సంవత్సరాల నుండి తమను ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతున్నామని నేటి ప్రభుత్వం తమ కోరికను మన్నించి ప్రభుత్వంలో విలీనం చేయటం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, డిఎం రాజశేఖర్, డిపో ఎస్‌టిఐ ఏంజల్, ఎంఎంఫ్ రామస్వామి, ఉద్యోగులు కెకె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్కారంలో పౌర హక్కుల దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం లక్కారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ శ్రీధర్ ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నివారణ, అంటరాని తనం నిర్మూలనపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో దళితుల పట్ల చిన్న చూపుతో వ్యవహరించిన, రెండు గ్లాసు విధానాన్ని పాటించిన, ఆలయాల్లో ప్రవేశం నిరాకరించిన చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అత్తె లలిత, పోలీస్ సిబ్బంది గ్రామస్తులున్నారు.

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యా బోధనపై ఆరా తీశారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలను పరిశీలించారు. మన ఊరు మన బడి పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విక్రుత లక్ష్మీనారాయణ, బోయినపల్లి తిరుపతి పాల్గొన్నారు.

# వరద బాధితులు ఆందోళన చెందవద్దు

- ఫ్లడ్ బ్యాంక్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం
- ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చూపుతాం
- పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్



ముత్తారం, ప్రభాతవార్త.

భారీగా కురిసిన వర్షాలతో నష్టపోయిన వరద బాధితులు, రైతులు ఆందోళన చెందవద్దని, తాను అండగా ఉంటానని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ భరోసా ఇచ్చారు. మంగళవారం ఓడేడు, ముత్తారం, ఖమ్మంపల్లి గ్రామాల్లో వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నీట మునిగిన పంటలతోపాటు ఇసుక మేటలు వేసిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ముత్తారం మండలంలో 3800 ఎకరాల్లో ఇసుక మేలు వేశాయని, 725 ఎకరాల్లో వరి, 575 ఎకరాల్లో పత్తి పంట నీట మునిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారని ఆయన తెలిపారు. వరదలో భారీ ఎత్తు నష్టం జరిగిందని, ఈ నష్టాన్ని పూడ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని, ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఇసుక మేలు వేసిన పంట పొలాల్లో ఆయిల్ ఫాం సాగు చేసుకునేందుకు ముందుకు వస్తే అవసరమైన సహకారం అందిస్తామని అన్నారు. గతంలో కూడా భారీ వర్షాలతో పంట భూములు వరద ముంపునకు గురయ్యాయని, మళ్లీ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా శాశ్వత పరిష్కారం కోసం ఆలోచనలు చేస్తున్నామని తెలిపారు. ఫ్లడ్ బ్యాంక్ ఏర్పాటుతోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన చెప్పారు. అయితే భద్రాచలంలో వరద ముంపు నివారణకు ఫ్లడ్ బ్యాంక్‌ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, అదే తరహాలో ఇక్కడ కూడా ఫ్లడ్ బ్యాంక్ నిర్మాణానికి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని ఆయన తెలిపారు. భూపాలపల్లి జిల్లాలోని మోరంచవాగు ఒప్పొంగడంతోనే ఇంత విపత్తు జరిగిందని, ఇలా పరిస్థితి పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని, రైతులు, ప్రజలు అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి సుధాటి రవీందర్ రావు, సర్పంచ్ సిరికొండ బక్కారావు, ఎంపిటిసి అల్లం తిరుపతి, మాజీ

## యూపిఎస్సీ-సిఎస్ఎటి పరీక్ష శిక్షణ కోసం దరఖాస్తు గడువు ఈ నెల 13 వరకు పొడగింపు

- జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

యూపిఎస్సీ-సిఎస్ఎటి పరీక్ష శిక్షణ కోసం మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఆగస్టు 13 వరకు పొడగించడం జరిగిందని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు యుపిఎస్సీ-సిఎస్ఎటి 2024 పరీక్ష కోసం 100 మంది మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్‌ను నిర్వహిస్తోందని, ఈ శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33శాతం సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరిలలో వికలాంగులకు 3 శాతం సీట్లను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. యుపిఎస్సీ (సిఎస్ఎటి 2024) యొక్క సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ, ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీస్ అభ్యర్థులు ఆన్‌లైన్ వెబ్ సైట్‌లో దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీని ఆగస్టు 13 వరకు పొడగించడం జరిగిందని తెలిపారు. యుపిఎస్సీ (సిఎస్ఎటి2024) శిక్షణ కోసం స్క్రీనింగ్ టెస్ట్ పరీక్ష ఆగస్టు 20న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, రంగంపల్లిలో నిర్వహించడం జరుగుతుందని, ఇతర వివరాలకు ఆన్‌లైన్‌లో ఈమెయిల్, ఫోన్ నెంబర్ 040-23236112లో పని దినాలలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# క్యాబినెట్ నిర్ణయాలపై బీఆర్ఎస్ నేతల హర్షం



తంగళపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ క్యాబినెట్ నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిలివేరి చిరంజీవి ఆధ్వర్యంలో టెక్స్‌టైల్ పార్కు, కమాన్ ముందు బిఆర్ఎస్ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ వరద నష్టంపై క్యాబినెట్‌లో చర్చించి తక్షణ సాయంగా రూ.500 కోట్లు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తూ ప్రజా రవాణాను సిఎం కేసీఆర్ పటిష్టపరిచారని పేర్కొన్నారు. కొత్తగా మరొక ఎనిమిది మెడికల్ కాలేజీలు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. వరదలపై రోజు మాట్లాడే బిజెపి నాయకులు కేంద్ర ప్రభుత్వం నుంచి దమ్ముంటే 1000 కోట్లు తీసుకురావాలని కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి సవాల్ విసిరారు. సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కేటీఆర్‌పై కాంగ్రెస్, బిజెపి నాయకులు అవాకులు, చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దొంతినేని చంద్రరావు, రైతు సెల్ మండల ఉపాధ్యక్షుడు కొక్కిరాల ఆగంరావు, పన్యాల శ్రీనివాస్‌రెడ్డి, ఇమ్మినేని అమర్‌రావు, సిలివేరి రాజు, రాజేశ్వరరావు, శ్రావణ్, నరేష్, చిద్రల రాజు, రవి పట్ల, విన్ను, పాదుల్లా, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు, బీసీబంధు మాదిరిగానే జర్నలిస్టు బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలి



రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలో పోస్ట్ కార్డు ఉద్యమం సమస్యలపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కార్డు రాసిన రుద్రంగి మండల జర్నలిస్టులు హెల్త్ స్కీములు అమలు చేయాలని, అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రుద్రంగి మండల టీయూడబ్ల్యుజే ఐజేయు జర్నలిస్టులు తమ స్వహస్తాలతో రాసిన పోస్టు కార్డులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రగతి భవన్ కార్యాలయం చిరునామా పేరిట పోస్టు చేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యుజే ఐజేయు మండల అధ్యక్షులు ధర్మేందర్, టీయూడబ్ల్యుజే ఐజేయూ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలిగేటి సూర్యకిరణ్‌లు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు ముఖ్య భూమిక పోషించారన్నారు. అలాంటి జర్నలిస్టులు నేడు స్వరాష్ట్రంలో ఆరోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించే జర్నలిస్టుల ఆరోగ్య విషయంలో సత్వరమే ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు హెల్త్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితబంధు, బీసీ బంధు మాదిరిగా జర్నలిస్టుల సంక్షేమం కోసం జర్నలిస్టు బంధు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేయాలన్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యుజే ఐజేయూ నాయకులు సంద్యాడపు అంజయ్య, బింగెట్టి వెంకటేష్, కురుమావలం సత్యనారాయణ, ఎలిగేటి ప్రదీప్, కంటె స్వామి, పోగుల మోహన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## ఆగస్టు 4లోగా ఆయాగా పని చేసేందుకు ఆసక్తి గల మహిళలు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఆగస్టు 4లోగా ఆయా పని చేసేందుకు ఆసక్తి గల మహిళలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ మండలాల్లో భవిత, ఐఈఆర్సి కేంద్రాలలో ఆయాగా పని చేసేందుకు ఆసక్తి, అర్హత గల మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని, ఒకటి నుంచి 7వ తరగతి వరకు చదివి, ఏడు సంవత్సరాల స్థానికత ఉండి 7వ తరగతి పాసైన మహిళలు, దరఖాస్తు సమర్పించే భవిత, ఐఈఆర్సి కేంద్రాలలో అభ్యర్థినీల యొక్క పిల్లల అడ్మిషన్ పొంది ఉండాలని, సిడబ్ల్యుఎస్ఎన్ పిల్లల యొక్క తల్లి అయినా అయి ఉండాలని, అర్హత కలిగిన మహిళలు తమ దరఖాస్తులను ఆగస్టు 4లోగా సంబంధిత మండల కేంద్రాలలో మండల విద్యాధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

## ఆగస్టు 6లోగా గ్రూప్ 3 పరీక్షకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఆగస్టు 6లోగా గ్రూప్ 3 పరీక్షకు ఉచిత శిక్షణ కోసం మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు గ్రూప్ 3 పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న మైనారిటీస్ అభ్యర్థులను ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ లింక్ ద్వారా దరఖాస్తులు ఆగస్టు 6లోగా సమర్పించాలని తెలిపారు. అర్హులైన ఆసక్తి గల మైనారిటీస్ అభ్యర్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఏమైనా సందేహాలు ఉంటే 9849152516 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని మొహమ్మద్ మేరాజ్ మహ్మూద్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నిధుల మంజూరీకి ప్రాధాన్యత ఇవ్వండి

వేములవాడ, ప్రభాతవార్త :

నిధుల మంజూరీకి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ఈఎన్‌సితో మాట్లాడారు. మంగళవారం వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు బోయినపల్లి వినోద్ కుమార్‌ను వారి నివాసంలో కలిశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు, కల్వర్టులకు, బ్రిడ్జిలకు, పాడైన పంట నష్టానికి అధిక మొత్తంలో నిధులు మంజూరయ్యే విధంగా కృషిచేయాలని కోరారు. దీనిపై వారు స్పందించి వెంటనే రోడ్లు పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్‌తో మాట్లాడి నిధుల మంజూరు కొరకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. త్వరలో నూతన బ్రిడ్జిల నిర్మాణం కొరకు, రోడ్ల పునరుద్ధరణ కొరకు నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. తర్వాత నియోజకవర్గ అభివృద్ధి, బీసిబంధు, గృహలక్ష్మి, దళితబంధు మొదలగు సంక్షేమ పథకాలపై చర్చించారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

వేములవాడ, ప్రభాతవార్త :

ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్న మేరకు వేములవాడ బస్ డిపో కార్మికుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు నియామకాలు కావాలని కొట్లాడిన నేత కేసీఆర్ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో భవిష్యత్తులో మంచిగా ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు తీసుకువచ్చి ఒక కోటి ఎకరాల మాగాణి చేసినందుకు గాను, నిధుల విషయంలో ఎన్నో వేల కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజలో తీసుకుపోతున్నారని నియామకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అనేక నియామకాలు చేపట్టుకుంటూ ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు కార్పోరేషన్‌లో ఉన్న ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. దేశమే తెలంగాణ రాష్ట్రంవైపు చూసే విధంగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌ది అన్నారు. రానున్న రోజులలో వారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఇంకా అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ జోగిని శంకర్, నరాల శేఖర్, నాయకులు, ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్టోబర్ 4న ఫైనల్ పబ్లికేషన్

**-ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**



**కరీంనగర్ ప్రభాతవార్త:**
ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు అక్టోబర్4న ఫైనల్ పబ్లికేషన్ విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 4 నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ స్టేషన్ రేషనలైజేషన్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని 1338 పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు సేకరించడానికి 4 నియోజకవర్గాలలో సమావేశాలను నిర్వహి ంచడం జరిగింది. ఆ నివేదికలకు అనుగుణంగా జిల్లాలో పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గాల వారిగా కరీంనగర్ 390 కేంద్రాలకు 11 కేంద్రాలను మార్పు చేయడం జరిగిందని, 19 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు చేయడం జరిగిందని, చోప్పదండి నియోజకవర్గంలో 327 కేంద్రాలలో 25 పోలింగ్ కేంద్రాలను మార్పు చేయడం జరిగిం దని, 18 పేర్లు మార్పు చేయడం జరిగిందని, మానకొండూర్ నియోజకవర్గంలో 316 కేంద్రాలలో 6 కేంద్రాలను మార్పు చేయడం జరిగిందని, 1 పేరు మార్పు చేయడం జరిగి ందని, హుజురాబాద్ నియోజకవర్గంలో 305 కేంద్రాలలో 1 కేంద్రాన్ని మార్పు చేయడం జరిగిందని, 6 పేర్లు మార్పు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో ఈవియంలపై ప్రతి ఒక్కరికి స్పష్టమైన అవగాహన కల్పించే దిశగా నియోజకవర్గాలలో మొబైల్, డిమాన్స్టేషన్ కేంద్రాల ద్వారా ప్రత్యక్షంగా అవగాహనను కల్పించడం జరుగు తుందని తెలిపారు. ఆగస్టు 21న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ నిర్వహించి ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 19 వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, ఆగస్టు 26, 27, సెప్టెంబర్ 2,3 తేదీలలో అభ్యంతరాలు, క్లయిమ్స్‌పై స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని, సెప్టెంబర్ 28న డిస్పోజల్ ఆఫ్ క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్ నిర్వహించి అక్టోబర్ 1న అభ్యంతరాలను పరిశీలించి ఫైనల్ పబ్లికేషన్ కొంకు కమీషన్ అనుమతి తీసుకోవడం జరుగు తుందని, అక్టోబర్ 4న ఫైనల్ పబ్లికేషన్ ఆఫన ఎలక్టోరల్ రోల్‌ను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, శిక్షణ సహాయ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, కరీంనగర్ ఆర్డిఓ కే.మమేష్, బిఎస్పి పార్టీ ప్రతినిధి గోలి అనిల్‌కుమార్, బీజేపీ పార్టీ ప్రతినిధి బి.రమణ రావు, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఎం.వాసు దేవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మోహనచారి, ఎంఐఎం పార్టీ ప్రతినిధి మెహమ్మద్ ఖాజా సుల్తాన్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, టీడీపీ పార్టీ ప్రవతినిధి ఎర్రవెల్లి రవీందర్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామిని నెరవేర్చాలి

**మంథని - ప్రభాతవార్త**
రాష్ట్రంలోని జర్నలిస్టులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామిని వెంటనే నిలబెట్టుకోవాలని టియూడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షుడు పోతరాజు సమ్మయ్య, సహాయకార్యదర్శి కొమురోజు చంద్రమోహన్, కోశాధికారి పెండ్యాల రాంకుమార్, సభ్యుడు మహేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ పిలుపు మేరకు మంథనిలో పోస్టు కార్డుల ఉద్యమాని ్న నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన పాత్ర చాలాకీలకమని ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సార్లు జర్నలిస్టు పాత్రను కొనియాడిన విషయాన్ని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై 9సంవత్సరాలు గడుస్తున్నను జర్నలిస్టుల సమస ్యలను మాత్రం పట్టించుకోవటం లేదన్నారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన ఇండ్ల స్థలాలు అర్హులైన వారికి తక్షణమే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆనారోగ్యంతో బాధపడుతు ఆర్థిక ఇబ్బందులో చికిత్స పొందలేని వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని జర్నలిస్టుల ఆరోగ్య పథకం జెహెచ్ఎస్ కింద అందించిన హెల్త్ కార్డులను అమలైయ్యేవిధంగా చూడాలని అదేవిధంగా జర ్నలిస్టు బంధు పథకాన్ని అమలు చేయాలని వారు కోరారు. ఈ సందర్భ ంగా స్థానికక పోస్టు ఆఫీస్‌లో పోస్టుకార్డులను ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అద్యక్షుడు అంకరి కుమార్, జర ్నలిస్టులు కొమురోజు మారుతి, మహవాది సతీష్, ఆర్ల బాపు, తగరం రాజు, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, కంది కృష్ణారెడ్డి, మాటేటి కుమార్, బండారి సురేశ్ తదితరులు

## కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి

**-తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్**

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**
ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని మొగిలిపాలెం ,నేదునూర్ గ్రామల్లో పలు అభివృద్ధి పనులకు మంగళవారం శంకస్థాపన, ప్రారంభోత్స వాలు చేశారు. నేదునూర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పలువురికి ఇళ్ల స్థలాలల పట్టాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తాను ఎమ్మెల్యేగా మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ,టీడిపి ప్రభుత్వాలు ఏం చేశాయని ప్రశ్నించారు. నేదునూర్‌లో పేదలు గుడిసెల్లో ఉంటే వారికి ఇళ్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే అయ్యాక వారి బాధలు చూసి అధికారులతో మాట్లాడి ఇళ్ల స్దలాలు ఇప్పిస్తున్నట్లు చెప్పారు. సొంత భూమి ఉన్నవారికి ఇల్లు కట్టుకుంటే 3 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, రైతుబంధు, రైతుభీమా ఇస్తుందని, గత ప్రభుత్వాలు ఏనాడైనా ఇలాంటి పథకాల గురించి ఆలోచించాయా అని ప్రశ్నించారు. నేదునూర్ పవర్ ప్లాంట్ కోసం స్దలాలు సేకరించిన కాంగ్రెస్ వారిని ప్రశ్నించాలని సూచించారు. అభివృద్ధి చేసిన వారిని ఆశీర్వదించాలని కోరారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసిస్తూ అంబేద్కర్ ఆశయ సాదనకు కృషిచేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్లూరి శంకర్, ఎంపిటీసీ కనకం కొంరయ్య, నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ల్యాగల వీరారెడ్డి, బోయిని కొంరయ్య, మేడి అంజయ్య, ఉమారాణీ, తహాసీల్దార్ కనకయ్య, యంపీడిఓ రవిందర్‌రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గోన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిఎం ఆర్జీ3

**రామగిరి-ప్రభాతవార్త**
బొగ్గు ఉత్పత్తికి, రవాణాకు అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్త చర్యలను చేపట్టాలని ఆర్జీ3 జిఎం ఎన్.సుధాకర్ రావు అన్నారు. మంగళవారము జిఎం కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఆర్జీ3 ఏరియా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ జులై మాసంలో భారీ వర్షాల వలన బొగ్గు ఉత్పత్తి, ఓబి తొలగింపు రవాణాలో కొంత వెనకబడ్డామని అన్నారు.

ఈ అగస్టు మాసంలో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవ డానికి తగిన ప్రణాళికలను రూపొందిం చుకోవాలని, వర్షాల కారణంగా ఉపరితల గనులలో నిలిచిన నీటిని పంపుల ద్వారా వెంటనే బయటకు పంపడానికి తగిన ఏర్పాట్లను చేసుకోవాలని అన్నారు. అందరము కలిసికట్టుగా పనిచేసి రక్షణతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవాలని సంబధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆర్జీ 2లో 89శాతం బొగ్గు ఉత్పత్తి

**- ఉత్పత్తి వివరాలను వెల్లడించిన జిఎం ఎ.మనోహర్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**
2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 29,14,900 టన్నులకు గాను 25,88,021 టన్నులతో 89శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ వెల్లడించారు. మంగళవారం జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో జులై మాసానికి సంబంధించి ఉత్పత్తి, ఉత్పాదకత, ఓవర్ బర్డెన్ వెలికి తీత, రవాణా వివరాలను ఆయన వెల్లడించారు. ఓబి 82శాతం సాధించినట్లు తెలిపారు. అలాగే భారీ ఎత్తున కురిసిన వర్షాల కారణంగా జులై మాసంలో 6,30,500 టన్నులకు గానను 3,53,425 టన్నులతో 56శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని భూగర్భ గనుల కంటే అత్యధికంగా వకీలుపల్లి గని 30,500 టన్నులకు గాను 37,500 టన్నులతో 123శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వకీలుపల్లి గని ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. వర్షాలు లేని రోజుల్లో ఎక్కువ పని గంటలు ఉత్పత్తి సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని వారు ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో ఓసిపి 3 పివో మధుసూదన్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీక్రిష్ణ, మెడికల్‌సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డివైఎఫ్ఎం తిరుపతి రెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్ తదితరులున్నారు.

## అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ శిక్షణకు లా గ్రాడ్యూయేట్లు ఈ నెల 10లోపు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**
ఆగస్టు 10లోపు బిసి వర్గానికి చెందిన న్యాయ శాస్త్ర పట్టభద్రులు అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జె.రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని బిసి వర్గానికి చెందిన శిక్షణ పొందుతున్న న్యాయ శాస్త్ర పట్ట భద్రుల నుంచి 2023-24 సంవత్సరంకు అడ్మినిస్ట్రేటీవ్ ఆఫ్ జస్టిస్ శిక్షణ పొందేందుకు నాలుగు స్థానాలను కేటాయించడం జరిగిందని, పెద్దపల్లి జిలా్ల బిసి వర్గానికి చెందిన అర్హత కలిగిన లా గ్రాడ్యూయేట్స్ నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. అభ్యర్థుల వయస్సు 01 జూన్ 2023 నాటికి 23 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయస్సు లోపు ఉండాలని, బార్ కౌన్సెల్‌లో సభ్యత్వం పొంది ఉండాలని, అభ్యర్థి గత సంవత్సరంలో ఈ సౌకర్యం వినియోగించుకొని ఉండరాదని, గ్రామీణ ప్రాంతంలో లక్షా 50వేల లోపు, పట్టణ ప్రాంతంలో రెండు లక్షల లోపు వార్షిక ఆదాయం మించరాదని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు నిర్ణీత నమూనాఫారాలలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఫారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయం పెద్దపల్లి నుంచి ఆగస్టు 2 నుంచి పంది, పూర్తి చేసిన దరఖాస్తు ఆగస్టు 10లోగా పూర్తి సర్టిఫికేట్స్ పాస్ పోర్టు సైజ్ ఫొటోతో జత చేసి సమర్పించాలని తెలిపారు. అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ జస్టిస్ శిక్షణకు సంబంధించి పూర్తి సమాచారం కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయం రూం నెంబర్ 232లో సంప్రదించాలని రంగారెడ్డి తెలిపారు.